# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 136 | పేజీలు : 08 | ఆదివారం | 24-05-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## సీఏల పాత్ర కీలకం



- భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర కీలకం: కేటీఆర్
- ఐసీఏఐ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్
- చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని సూచన
- సీఏలు వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగా ఎదగాలని ఆకాంక్ష

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో చార్టర్డ్ అకౌంటెంట్ల (సీఏ) పాత్ర అత్యంత కీలకంగా మారుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేటీఆర్ మాట్లాడుతూ, చార్టర్డ్ అకౌంటెంట్లు

## మోదీతో మార్కో రూబియో కీలక చర్చలు..

అమెరికా రావాలని ఆహ్వానం

నాలుగు రోజుల భారత పర్యటనలో రూబియో

భద్రత, వాణిజ్యం సహా కీలక రంగాలపై చర్చ

యుద్ధం నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యం



నాలుగు రోజుల భారత పర్యటనకు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శనివారం ప్రధాని మోదీతో

# 99.55 కోట్లతో పనులు



- యాదగిరిగుట్ట క్షేత్రంలో రూ.99.55 కోట్లతో చేపట్టే పనులకు సీఎం శంకుస్థాపన
- యాదగిరిగుట్ట క్షేత్రాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- యాదగిరిగుట్టలో 15 ఎకరాల్లో వేదపాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో సంప్రదాయ వేద విద్యను బోధించే గురుకులం ఏర్పాటవ్వనుంది. రూ.43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయనగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నటువంటి వేద పాఠశాల భవనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కంచికామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. మొత్తంగా రూ.100 కోట్లతో చేపట్టే పనులకు రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు.వచ్చే రెండేళ్లలో వేదపాఠశాల నిర్మాణం పూర్తిచేసి తరగతులు ప్రారంభించనున్నారు. దీంతో పాటు మెట్లమార్గానికి పైకప్పు, మాడ వీధులకు మెట్లు, దీక్షాపరుల మండలం పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. సీఎం పర్యటన సందర్భంగా అధికారులు పకడ్బందీ ఏర్పాటు చేశారు.

**జగద్గురు సమక్షంలో వేద పాఠశాలకు భూమిపూజ**

యాదగిరిగుట్ట వెళ్లిన ముఖ్యమంత్రి రేంత్ రెడ్డి 100 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో యాదగిరి గుట్టకు వెళ్లిన సీఎం ముందుగా కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం జగద్గురు పర్యవేక్షణలో వేదమంత్రోచ్ఛరణల నడుమ వేద పాఠశాలకు శాస్త్రోక్తంగా భూమిపూజ

## చైనా బొగ్గు గనిలో ఘోర ప్రమాదం..

పేలుడు ధాటికి 82 మంది దుర్మరణం



- షాంక్సీ ప్రావిన్స్‌లోని లూషెన్యు బొగ్గు గనిలో ప్రమాదం
- కార్బన్ మోనాక్సైడ్ లీకై పేలుడు
- మరికొందరు కార్మికుల పరిస్థితి విషమం
- విషవాయువు అలముకోవడంతో రెస్క్యూ సవాలు
- ప్రమాదంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ దిగ్భ్రాంతి

హైదరాబాద్ పల్స్,డెస్క్

చైనాలోని ఓ బొగ్గు గనిలో ఘోర ప్రమాదం జరిగింది. గ్యాస్ పేలుడు సంభవించడంతో పెద్ద ఎత్తున ప్రాణనష్టం వాటిల్లింది. ఉత్తర చైనా ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 82 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో తొమ్మిది మంది ఆచూకీ ఇంకా లభించలేదని అక్కడి ప్రభుత్వ అధికారిక మీడియా శనివారం వెల్లడించింది.

## హెచ్‌ఐఎల్‌టీపీ విధివిధానాలు విడుదల చేసిన మంత్రి శ్రీధర్ బాబు



# శాంతిదూత ముసుగు ధరించాడు



- జగన్ ఆ నింద నుంచి తప్పించుకునేందుకే శాంతిదూత ముసుగు ధరించాడు: సీఎం రమేష్
- పయ్యావుల కేశవ్ తో కలిసి సీఎం రమేష్ ప్రెస్ మీట్
- మాజీ సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు
- శాంతిదూత ముసుగు వేసుకుని జగన్ కొత్త నాటకానికి తెరలేపారని వ్యాఖ్యలు
- జగన్ తాత రాజారెడ్డిపై అధికారికంగా రౌడీ షీట్ ఉందని వెల్లడి
- వివేకా హత్యపై ఓపెన్ పోల్ పెడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్

హైదరాబాద్ పల్స్,డెస్క్

వైసీపీ అధినేత జగన్ ఒక నటుడు, క్రిమినల్ అని, ఇప్పుడు హఠాత్తుగా శాంతిదూత ముసుగు వేసుకుని ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ తీవ్రస్థాయిలో

## ఏఐ కాప్ రైటర్

యాప్ ను ఆవిష్కరించిన సజ్జనార్



- 'హైదరాబాద్ నగర పోలీస్' మరో చారిత్రాత్మక ముందడుగు
- అందుబాటులోకి కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్
- 10కి పైగా భారతీయ భాషలను గుర్తించే సామర్థ్యం

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ 'హైదరాబాద్ నగర పోలీస్' మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భాషాపరమైన ఇబ్బందులు కలగకుండా, వారి

# గోదావరి పుష్కరాల పనులకు వెయ్యి కోట్లు

సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రారంభం

జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం

రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ప్రారంభించనున్న అంశాలపై చర్చ



# వారి కుటుంబాలకు 4 లక్షల పరిహారం

- వడదెబ్బకు తాజాగా 16 మంది మృత్యువాత
- మరణించిన వారి కుటుంబాలకు 4 లక్షల పరిహారం
- నిప్పుల కొలిమిని తలపిస్తున్న ఉష్ణోగ్రతలు
- అత్యధికంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నలుగురు మృతి
- మరణించిన వారి కుటుంబాలకు పరిహారం ప్రకటించిన విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

వడగాలుల ప్రభావంతో ఏడు జిల్లాల్లో నేడు 16 మంది మృత్యువాత పడ్డట్లు ప్రభుత్వం వెల్లడించింది. నిన్నటి ఎండ తీవ్రత కారణంగా 34 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. మరణించిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖల

# వాళ్లే అదృష్టవంతులు..

నా వరకు నేను ఆహార నియమాలు పాటిస్తాను: సీఎం చంద్రబాబు

- చిత్తూరు జిల్లా కండ్రిగలో సంజీవని కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ఆహారమే ఔషధం, వంటగది ఒక ఔషధశాల అని ఉద్ఘాటనన
- ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ఆరోగ్య పథకం ప్రారంభం
- రాష్ట్రంలో వైద్యరంగానికి రూ. 19,305 కోట్లు కేటాయించామని వెల్లడి
- నీటి సంరక్షణతో అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు, పచ్చదనం పెరిగాయని వివరణ
- సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి క్యాలెండర్ విడుదల చేశామని స్పష్టం



# సీఏల పాత్ర కీలకం

మొదటి పేజీ తరువాయి

కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని సూచించారు.సీఏలు వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగా ఎదగాలని వ్యాఖ్యానించారు. ప్రస్తుత కాలానుగుణంగా కృత్రిమ మేధ (ఏఐ)ని వృత్తిలో భాగంగా చేసుకోవాలని ఆయన అన్నారు. ముమ్మందు పన్నులు, జీఎస్టీ, వ్యాపారాల విస్తరణలో సీఏల అవసరం చాలా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాలను, కష్టాన్ని మరవకూడదని సూచించారు.

# చైనా బొగ్గు గనిలో ఘోర ప్రమాదం..

మొదటి పేజీ తరువాయి

**లూషెన్యు గనిలో విషాదం**

షాంక్సీ ప్రావిన్స్‌లోని లూషెన్యు బొగ్గు గనిలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. గనిలో ఒక్కసారిగా ప్రమాదకరమైన కార్బన్ మోనాక్సైడ్ గ్యాస్ లీకైంది. ఆ విషవాయువు పరిమితికి మించి వేగంగా వ్యాపించడంతో పేలుడు సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో గని లోపల వందల సంఖ్యలో కార్మికులు పని చేస్తున్నట్లు సమాచారం.

**రెస్క్యూ ఆపరేషన్**

ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన అధికారులు గని లోపల చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టారు. గనిలో చిక్కుకున్న మరికొందరు కార్మికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గాలి లేకపోవడం, విషవాయువు దట్టంగా అలముకోవడంతో లోపల ఉన్నవారిని కాపాడటం రెస్క్యూ సిబ్బందికి సవాలుగా మారింది. శతాబ్దాలుగా ఇక్కడ భద్రతా ప్రమాణాలు సరిగా పాటించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.

**అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆదేశాలు**

ఈ ఘోర ప్రమాదంపై చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదంపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలని కోరారు. అన్ని ప్రాంతాల యంత్రాంగాలు ఈ ఘటన నుంచి పాఠాలు నేర్చుకోవాలని, పని ప్రదేశాల్లో భద్రత విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# మోదీతో మార్కో రూబియో కీలక చర్చలు..

మొదటి పేజీ తరువాయి

భేటీ అయ్యారు. వాణిజ్య, భద్రత సహా కీలక రంగాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ట్రంప్ తరఫున మోదీని వైట్‌హౌస్‌కు ఆహ్వానించారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక భారత్–అమెరికా మధ్య వాణిజ్యం విషయంలో విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. మరోవైపు ఇరాన్ ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

అమెరికా రాయబారి ట్వీట్

ఈ చర్చల్లో పాల్గొన్న అమెరికా రాయబారి సెర్గియో గోర్ భేటీ అనంతరం 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ప్రధాని మోదీతో సమావేశం అద్భుతంగా సాగింది. భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాల్లో అమెరికా–భారత్ సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి. ఈ రంగాలు ఇరు దేశాలను పటిష్ఠం చేయడమే కాకుండా.. స్వేచ్ఛా, బహిరంగ ఇండో–పసిఫిక్ రీజియన్‌ను ముందుకు తీసుకెళతాయి. అమెరికాకు భారత్ అత్యంత కీలకమైన భాగస్వామి" అని పోస్ట్ చేశారు.

ఇరాన్ వివాదంపై చర్చ?

ప్రపంచ శాంతి భద్రతలపై చర్చించినట్లు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించిన శాంతి చర్చలు విఫలం కావడంతో ఇరాన్‌పై మళ్లీ దాడులు చేయడానికి ట్రంప్ యోచిస్తున్నారనే వార్తల నడుమ ఈ భేటీ జరిగింది. చర్చల్లో భాగంగా ఇరాన్ సంక్షోభం కూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రపంచ శ్రేయస్సు కోసం భారత్, అమెరికా కలిసి పనిచేస్తాయని మోదీ పేర్కొన్నారు

# గోదావరి పుష్కరాల పనులకు వెయ్యి కోట్లు

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో రెండు గంటలుగా మంత్రివర్గ సమావేశం కొనసాగుతుంది. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ప్రారంభించనున్న పలు అంశాలపై కేబినెట్ చర్చిస్తోంది. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం పాఠశాలల్లో ఈ స్కీమ్ అమల్లో ఉంది. ఇప్పుడు జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనం అందించాలని మంత్రిమండలి నిర్ణయించింది.

కేబినెట్ ఆమోదం తెలిపిన అంశాలు ఇవే : –

- జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలుకు కేబినెట్ ఆమోదం
- పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని కేబినెట్ నిర్ణయం
- వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల పనులకు రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తూ ఆమోదం
- గోదావరి పుష్కరాలకు తొలివిడతగా రూ.300 కోట్ల మంజూరుకు కేబినెట్ ఆమోదం
- గంగాధరలో నూతన డిగ్రీ కళాశాలలో పలు పోస్టుల మంజూరుకు ఆమోదం
- 20 రెగ్యులర్ టీచింగ్, 6 నాన్‌టీచింగ్, అవుట్‌సోర్సింగ్ పద్ధతిన 3 పోస్టుల మంజూరుకు ఆమోదం
- కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ ఆమోదం
- అస్సాం రైఫిల్స్, బీఆర్ఎఫ్, సీఐఎస్ఎఫ్ గ్రూప్ సెంటర్ల ఏర్పాటుకు భూకేటాయింపునకు ఆమోదం
- కరీంనగర్ జిల్లాలో 14 ఎకరాల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం
- వెలిదిలో 4, రుక్మాపూర్‌లో 5 ఎకరాల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం
- గన్నేరువరం మండలంలో 5 ఎకరాల కేటాయింపునకు ఆమోదం

ఇంకా ఈ సమావేశంలో ఇందిరమ్మ కుటుంబ బీమాతో పాటు కొత్త పింఛన్ల పంపిణీపైనా చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.

# శాంతిదూత ముసుగు ధరించాడు

మొదటి పేజీ తరువాయి

ధ్వజమెత్తారు. శనివారం విజయవాడలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ ఒక నేరస్తుడు అనే నింద జనాల్లోకి బలంగా వెళ్లిందని, ఇప్పుడా నింద నుంచి తప్పించుకునేందుకే జగన్ ప్రెస్ మీట్లు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రానికి మంచి పనులు చేస్తే క్రిమినల్ ముద్ర పోతుంది కానీ, ప్రెస్ మీట్లలో పచ్చి అబద్ధాలు చెబితే పోదని హితవు పలికారు.ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ.. "కరడుగట్టిన నేరస్థులకు కూడా తట్టని కుట్రలు, కుతంత్రాలతో వైఎస్ కుటుంబం పులివెందులలో ఒక అరాచక సామ్రాజ్యాన్ని నిర్మించింది. జగన్ తాత రాజారెడ్డిపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పోలీస్ రికార్డుల్లో అధికారికంగా రౌడీ షీట్ నమోదైంది. ఒక కులాన్ని అడ్డం పెట్టుకుని దొంగతనాలు చేయించడం, ఒక మైనింగ్ యజమానిని దారుణంగా హత్య చేసి ఆ గనులను అక్రమంగా చేజిక్కించుకోవడం వంటి చర్యలతో రాజారెడ్డి డబ్బు కూడగట్టారు. పులివెందుల సమీపంలోని పార్నపల్లి గ్రామంలో ఆయన అరాచకాలకు నేటికీ సజీవ సాక్ష్యాలు ఉన్నాయి" అని ఆరోపించారు.తన రాజకీయ లబ్ధి కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిల మరణాలను జగన్ వేర్వేరుగా వాడుకుంటూ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని సీఎం రమేష్ విమర్శించారు. "వివేకా హత్య కేసులో సీబీఐ లోతుగా దర్యాప్తు చేసి వైఎస్ భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసింది. ఈ హత్య వెనుక జగన్ హస్తం ఉందా లేదా అనే అంశంపై రాష్ట్రంలో ఓపెన్ పోల్ నిర్వహించాలి. ఒకవేళ ఆ పోల్‌లో జగన్‌కు ఎలాంటి సంబంధం లేదని తేలితే నేను రాజకీయాల నుంచే శాశ్వతంగా తప్పుకుంటా" అని సవాల్ విసిరారు.ప్రజలకు జగన్ హత్యా రాజకీయాలపై పూర్తి అవగాహన వచ్చిందని, అందుకే ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇప్పుడు తాను చాలా మంచివాడినని చెప్పుకుంటూ జగన్ నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ వంటి మేధావులు కూడా పొంతన లేని వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో తమకున్న విశ్వసనీయతను పూర్తిగా కోల్పోతున్నారని సీఎం రమేష్ విమర్శించారు.

# ఏఐ కాప్ రైటర్

మొదటి పేజీ తరువాయి

ఫిర్యాదులను త్వరితగతిన, కచ్చితత్వంతో నమోదు చేసేందుకు దేశంలోనే తొలిసారిగా 'ఏఐ కాప్‌రైటర్' అనే కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది.ఈ ఏఐ కాప్‌రైటర్ యాప్‌ను హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆవిష్కరించారు. అనంతరం దాని పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీని ద్వారా 10కి పైగా భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసే అవకాశం ఉందని అన్నారు. చెప్పిన విషయాలను వెంటనే టెక్స్ట్‌గా మార్చి అనువదించవచ్చని చెప్పారు.ఫిర్యాదు వివరాలు ఆటోమేటిక్‌గా పీడీఎఫ్ రూపంలో సేవ్ అయ్యే సదుపాయం ఉందని తెలిపారు. వలస కార్మికులు, పర్యాటకులు, మహిళలు, వృద్ధులకు పెద్ద ఊరట లభిస్తుందని చెప్పారు. న్యాయానికి భాష అడ్డంకిగా ఉండకూడదన్న లక్ష్యంతో ఏఐ వినియోగిస్తున్నట్లు చెప్పారు.మొదట హైదరాబాద్ పరిధిలోని 80కి పైగా పోలీస్ స్టేషన్‌లలో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఎఫ్ఐఆర్ ప్రక్రియను వేగంగా, కచ్చితత్వంతో పూర్తి చేసేందుకు ఈ యాప్ దోహదపడుతుందని సజ్జనార్ పేర్కొన్నారు. బ్లూక్లౌడ్ సొల్యూషన్స్ సహకారంతో యాప్ రూపకల్పన చేసినట్లు చెప్పారు.

# మరణించిన వారి కుటుంబాలకు 4 లక్షల పరిహారం

మొదటి పేజీ తరువాయి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నలుగురు, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ముగ్గురు చొప్పున, జోగులాంబ గద్వాల, రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఒక్కొక్కరు మృతి చెందినట్లు కలెక్టర్లు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు.

ప్రజలకు ముందస్తు హెచ్చరికలు

ఎండలు, వడగాలుల తీవ్రత నేపథ్యంలో సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అత్యవసర సమీక్ష నిర్వహించారు. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న మండలాలు, గ్రామాలను గుర్తించి అక్కడి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని వెల్లడించారు. బస్ స్టాండ్లు, మార్కెట్లు, ప్రధాన రహదారులు, కార్మికులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో చల్లని తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్? ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు.

జీవరాశుల సంరక్షణ మన బాధ్యత

కలెక్టర్లు వడగాలుల పరిస్థితులను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని గ్రామ, మండల స్థాయి సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో ఉండాలని అన్నారు. ఎండదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స అందించేలా అత్యవసర వైద్య సేవలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రజలతో పాటు జీవరాశుల సంరక్షణ కూడా మన బాధ్యతేనన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీటి తొట్టెలు, మట్టి కుండల ద్వారా పక్షులు, జంతువులకు తాగునీరు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.



# వాళ్లే అదృష్టవంతులు..

మొదటి పేజీ తరువాయి

"ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధ శాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం కండ్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. తన వరకు తాను పూర్తి ఆహార నియమాలు పాటిస్తానని, మంచి అలవాట్లు, మంచి ఆహారం, వ్యాయామం, మంచి ఆలోచనల ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సంపద ఉన్నవాళ్లకంటే ఆరోగ్యంగా ఉన్నవాళ్లే అదృష్టవంతులని ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా 'సంజీవని' కార్యక్రమం ప్రాముఖ్యతను సీఎం వివరించారు. "రామ రావణ యుద్ధంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు హనుమంతుడు సంజీవనిని తీసుకొచ్చారు. అదే స్ఫూర్తితో, డిజిటల్ హెల్త్ రికార్డులతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమానికి 'సంజీవని' అని పేరు పెట్టాం. సంపద కంటే ఆరోగ్యమే గొప్పది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అన్నారు" అని చంద్రబాబు పేర్కొన్నారు. వ్యాధులు రాకముందే గుర్తించి, నివారించేందుకు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు తెలిపారు.గత జూలైలో కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించి, మార్చి 15 నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 19.75 లక్షల మంది ఆరోగ్యాన్ని కాపాడేలా చర్యలు తీసుకుంటున్నామని, ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ పథకంలో భాగంగా 42 రకాల వైద్య పరీక్షలను ప్రజల ఇళ్ల వద్దే నిర్వహించి, రిపోర్టులు అందిస్తామన్నారు. డాక్టర్ అపాయింట్‌మెంట్, వర్చువల్ కనెక్ట్ ద్వారా వైద్య సలహాలు, వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ వంటి సేవలు అందిస్తున్నట్లు వివరించారు. త్వరలోనే ఏఐ డాక్టర్ ద్వారా కూడా వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి వ్యక్తికి ఒక ఏఐ డాక్టర్ ఉంటాడని స్పష్టం చేశారు.వైద్య ఖర్చుల భారం నుంచి కుటుంబాలను గట్టెక్కించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది వైద్యరంగానికి రూ.19,305 కోట్లు కేటాయించామని, 15వ ఆర్థిక సంఘం నుంచి దేశంలోనే అత్యధికంగా రూ.2,601 కోట్ల ఆరోగ్య గ్రాంట్లు సాధించామని గుర్తుచేశారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ కింద ప్రతి ఒక్కరికీ రూ.2.5 లక్షల విలువైన వైద్యం, ఎన్టీఆర్ వైద్య సేవ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.25 లక్షల వరకు ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు.ప్రకృతి బాగుంటేనే మనం బాగుంటామని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని సీఎం అన్నారు. సమర్థ నీటి నిర్వహణతో భూగర్భ జలాలను పెంచగలిగామని, దీనికి అన్నమయ్య జిల్లానే నిదర్శనమని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం చర్యలతో అక్కడ భూగర్భ జలాలు 8.5 మీటర్లు పెరిగి, పచ్చదనం పెరిగిందన్నారు. రాష్ట్రమంతా తీవ్ర ఉష్ణోగ్రతలు ఉంటే, అన్నమయ్య జిల్లాలో ఉష్ణోగ్రతలు తగ్గాయని, పిడుగురాళ్లలో 49 డిగ్రీలు నమోదైతే, అన్నమయ్యలో 40 డిగ్రీలే ఉందని నివేదికలను ఉటంకించారు.సాగునీటి ప్రాజెక్టులపై సంకల్పంతో పనిచేస్తున్నామని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తామో క్యాలెండర్ విడుదల చేశామని చంద్రబాబు తెలిపారు. నీవా పనులు పూర్తిచేసి పూతలపట్టు మీదుగా చిత్తూరు వరకు కృష్ణా నీటిని తెస్తామని, కల్యాణి డ్యాంకు కూడా నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. గాలేరు–నగరి, మల్లెమడుగు, సోమశిల–స్వర్ణముఖి లింక్ కెనాల్ వంటి ప్రాజెక్టుల పూర్తికి గడువులను ప్రకటించారు. ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం పనిచేస్తామని స్పష్టం చేశారు.

# 99.55 కోట్లతో పనులు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. వేదపాఠశాలను రూ.43 కోట్ల వ్యయంతో 15 ఎకరాల్లో నిర్మించనున్నారు. ఇందులో 300 మంది విద్యార్థులు వేద విద్యను అభ్యసించే విధంగా అందుబాటులోకి తీసుకురానున్నారు. వేద పాఠశాలలో విద్యార్థులకు ఉచిత బోధనతో పాటు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పించనున్నారు. అత్యాధునిక గోశాలతో పాటు యజ్ఞశాల, యాగశాలలు సైతం నిర్మించనున్నారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న వేదపాఠశాలలో కంచి కామకోటి పీఠం పర్యవేక్షణలో బోధన చేపట్టనున్నారు. రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వణ వేదంతోపాటు ఆగమ శాస్త్రాన్ని అధ్యయనం చేసేందుకు వీలు కల్పించి విద్యార్థులకు పట్టాలు అందించనున్నారు.

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

యాదగిరిగుట్ట ఆలయానికి సంబంధించిన అనుబంధ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. 9 కోట్ల 86 లక్షలతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం, కోటి 41 లక్షలతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పైకప్పు నిర్మాణం, కోటి 34 లక్షలతోతో రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణంతోపాటు డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణాలకు రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అనంతరం టెంపుల్ సిటీ నుంచి ఆలయ కొండపైకి వెళ్లి లక్ష్మీనరసింహ స్వామి వారిని సీఎం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ముఖ్యమంత్రిని ఆశీర్వదించారు.

**కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు**

దర్శనం తర్వాత సీఎం హైదరాబాద్‌కు వెళ్లారు. ముఖ్యమంత్రి వెంట శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హెచ్‌ఐఎల్‌టీపీ విధివిధానాలు విడుదల చేసిన మంత్రి శ్రీధర్ బాబు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ విధివిధానాలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర సచివాలయంలో హెచ్ఐఎల్‌టీపీ విధివిధానాలను మంత్రి శ్రీధర్ బాబు ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో 9,292 ఎకరాల పరిశ్రమల భూముల మార్పిడికి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఆయన తెలిపారు. పాత ఇండస్ట్రియల్ ల్యాండ్స్‌కు మల్టీ–యూజ్ జోన్ హోదా ఇచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు.ఐటీ పార్కులు, నివాస ప్రాజెక్టులు, కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అవకాశం కల్పించినట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఆస్పత్రులు, విద్యాసంస్థల ఏర్పాటుకూ హెచ్ఐఎల్‌టీపీతో వెసులుబాటు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరిశ్రమల యజమానులతో మంత్రి కీలక సమావేశం నిర్వహించారు. హెచ్ఐఎల్‌టీపీ అమలుపై పరిశ్రమల యజమానుల అభిప్రాయాలను ఆయన సేకరించారు. విధివిధానాలు పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని.. సలహాలు, సూచనల కోసం త్వరలో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎండీ శశాంక హాజరయ్యారు.



# సిద్దాపూర్లో డంపింగ్ యార్డ్ కాదు పరిశ్రమలు కావాలి

**ప్రజాభిప్రాయాన్ని వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవద్దు**

**బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బిచ్య నాయక్ డిమాండ్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, కొత్తూరు :** సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేసి రాష్ట్రస్థాయికి తీసుకెళ్తామని బిఆర్ఎస్ పార్టీ కొత్తూరు మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు బిచ్య నాయక్ అన్నారు. ఈ సందర్భంగా బిచ్య నాయక్ మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఇందుకోసం సిద్దాపూర్ రెవెన్యూ పరిధిలో 330 ఎకరాల అసైన్ భూమి సేకరించి టీజీఐఐసీకి అప్పజెప్పిందని తెలిపారు. పరిశ్రమలు వస్తే తమ పిల్లల భవిష్యత్తు బాగుంటుందని భావించిన స్థానిక రైతులు యువతకు ఇప్పుడు అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు స్థలం కేటాయించడం సరికాదన్నారు. డంపింగ్ యార్డ్ కేటాయిస్తున్నారన్న వార్తతో స్థానికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో భూగర్భ జలాలు విషపూరితమవటం అవడంతో పాటు చర్మవ్యాధులు ఏర్పడతాయని ఇక్కడ స్థానికులు వాపోతున్నారు. దీనివల్ల వ్యవసాయ ఆధారిత పొలాలు నాశనమై పశువులు ఆరోగ్యం దెబ్బతిని మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ప్రాంత పరిసర గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఉపాధి నిచ్చే పరిశ్రమలు కావాలని కాలుష్యం పంచే డంపింగ్ యార్డ్ మాకొద్దని ప్రభుత్వం వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బిచ్య నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమని ఉధృతం చెసి జాతీయ రహదారులను నిర్భందిస్తామని హెచరిచ్చారు



# ఎస్పీఎంలో గుర్తింపు ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రతి కార్మికుడి ఖాతాలో పదివేల రూపాయల హడాక్ పేమెంటు చెల్లించాలి**

**భూపాల్ సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డిమాండ్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని గత మూడు రోజులుగా ఎస్పిఎం గేటు ముందు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్టు సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ తెలియజేశారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ గుర్తింపు యూనియన్ ఎన్నికలు లేకపోవడం వల్ల కార్మికులకి న్యాయమైన అనేక సమస్యలు పరిష్కారం కాకుండా పోతున్నాయని ఎన్నికల నిర్వహించకుండా హైకోర్టును లో కేసు వేసి ఎస్పిఎం యాజమాన్యం అడ్డుకుంటుందని ఇది సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా ఎస్పి యాజమాన్యం బే షరతుగా హైకోర్టులో వేసినటువంటి కేసును వెనక్కి తీసుకోవాలని ఎస్పీఎంలో గుర్తింపు యూనియన్ ఎన్నికలు నిర్వహించుటకు సహకరించాలని, గెలిచిన యూనియన్ తోటే అగ్రిమెంటు నిర్వహించాలని అప్పటివరకు అడ్డ హక్ పేమెంట్ గా ఏప్రిల్ ఒకటి నుండి ప్రతినెల కార్మికుడికి పదివేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఇతర అనేక ప్రాంతాలలో ఈ 2026 సంవత్సరంలోనే పదుల పరిశ్రమలలో ఎన్నికలు జరిగాయని ఎస్పీఎంలో మాత్రమే లేబర్ కోడ్లను అడ్డం పెట్టుకొని ఎన్నికలను అడ్డుకోవడం సరి అయింది కాదని, కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు చేసిన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నోటిఫై చేసి రూల్స్ ఫ్రేమ్ చేయలేదని తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ లేబర్ కోట్లు అమలు కావడం లేదని అయినప్పటికీ లేబర్ కోడ్ లను అడ్డుపెట్టుకొని ఎన్నికలను అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని అన్నారు.

**వర్క్స్ కమిటీకి రాజీనామా**

సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షులు ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్ల ఏ యూనియన్ ముందుకు రాని సమయంలో వర్క్స్ కమిటీగా కార్మికుల సమస్యల మీద పనిచేయడం జరిగిందని ఎన్నికల డిమాండ్ ముందుకు వస్తున్న నేపథ్యంలో గత అగ్రిమెంట్ పీరియడ్ కూడా ముగిసిన సందర్భంలో ఇక వర్క్స్ కమిటీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కూశన రాజన్న ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, మొగిలి వెంకటేష్, సహాయ కార్యదర్శి గడమల్ల మహేష్, యూనియన్ నాయకులు విజయ్, నబిబాయి జానీ, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. త్రివేణి, జె. రాజేందర్, కృష్ణమాచారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజశీ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# వివోఏల కుటుంబాల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం.....

**వివోఏల సమస్యలను పట్టించుకోక కాలయాపన**

**వివోఏల డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలి**

**వివోఏల గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత, పని బారం తగ్గించాలి**

**ఆరవ రోజుకు చేరుకున్న వివోఏల సమ్మె**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో ఐకెపి వివోఏ రిజిస్ట్రేషన్ నెంబర్ 363/2025 , రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు తమ హక్కులు సమస్యల పరిష్కారం సాధనకై సంఘటితమై రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె పోరాటానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో 8 మండలాలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం శాంతియుత సమ్మె నిరసన కార్యక్రమం 6వ రోజుకు చేరుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర జెఏసి ఉపాధ్యక్షులు ఎం.చంద్రశేఖర్, జిల్లా గౌరవాధ్యక్షులు జీ.యాదగిరి, జిల్లా అధ్యక్షురాలు మోలుగురి శిరీష, బీసు భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షురాలు రజిత రాణి, జిల్లా కార్యదర్శి బండ రామ నర్సయ్య, కోశాధికారి వీరమల్ల సునీత పాల్గొని మాట్లాడుతూ... వివోఏల సమస్యలను పరిష్కరిస్తామంటూ వివోఏల కుటుంబ సభ్యుల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం వివోఏల సమస్యలను పట్టించుకోక కాలయాపన చేయడం సరి కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మా యొక్క సమస్యలు వివోఏ లకు కనీస గౌరవ వేతనం 20000 ఇవ్వాలి, ఎస్.ఈ.ఆర్.పి ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి, అర్హులైన వివోఏలకు సిసి ప్రమోషన్లు ఇవ్వాలి, వివోఏ లకు సాధారణ బీమా సౌకర్యం కింద 20 లక్షల భీమా రక్షణ కల్పించాలి, ట్యాబ్ సౌకర్యం కల్పించాలి, జీవో 58 సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మా సమస్యలను అమలు చేయని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఈ శాంతియుత నిరసన సమ్మెను మరింత ఉధృతం చేసి డి.ఆర్.డి.ఓ , జిల్లా కలెక్టర్ కార్యాలయం ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 8 మండలాల అధ్యక్షులు కార్యదర్శులతో పాటు సభ్యులు పాల్గొన్నారు.



## సంక్షోభం వేళ భారత్ కు మరో జాక్ పాట్...

# భారీగా బయటపడ్డ గ్యాస్ నిల్వలు..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, సెంట్రల్ డెస్క్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ దేశాలు సంక్షోభంలో కూరుకుపోయాయి. ఇరాన్– అమెరికా మధ్య యుద్ధం కారణంగా ప్రపంచ వాణిజ్యానికి గుండెకాయ లాంటి హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. ఈ నేపథ్యంలో చమురు, గ్యాస్ సరఫరా నిలిచిపోయి ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాయి. ఇప్పటికే భారత్ లో వారం రోజుల వ్యవధిలో పెట్రోల్, డీజిల్ ధరలను మూడు సార్లు పెంచాయి చమురు సంస్థలు. అలాగే గ్యాస్ బుకింగ్, డెలివరీ విధానంలోనూ పలు మార్పులు తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం. అయితే ఈ సంక్షోభ పరిస్థితుల్లో భారత్ కు జాక్ పాట్ తగిలింది. రాజస్థాన్ జైసల్మేర్ బేసిన్ లోని దండేవాలా క్షేత్రంలో సహజ వాయువు నిల్వలు భారీగా బయటపడ్డాయి. ఆయిల్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో జరిపిన తవ్వకాల్లో భారీగా చమురు నిల్వలు బయటపడినట్లు తేలింది. దాంతో కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ ఇదే విషయంపై అభినందనలు తెలిపారు.దండేవాలా క్షేత్రంలో తక్కువ లోతులో ఉండే సాను ఫార్మేషన్ అనే పొరలో తొలిసారిగా సహజవాయువు నిల్వలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు కనుగొన్నారు. భూమికి దాదాపు 950 మీటర్ల లోతులోనే ఈ నిల్వలు దొరకడం విశేషం. ప్రస్తుతం ఇక్కడి నుంచి రోజుకు సగటున 25,000 స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజవాయువు ప్రవహిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ కొత్త జోన్ లో దాదాపు 75



మిలియన్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. అయితే సాధారణంగా గ్యాస్ కోసం చాలా లోతుగా రంధ్రాలు చేయాల్సి ఉంటుంది. కానీ ఇది కేవలం 950 మీటర్ల లోతులోనే దొరకడం వల్ల డ్రిల్లింగ్ ఖర్చులు చాలావరకు తగ్గుతాయని అలాగే త్వరలోనే వాణిజ్య పరమైన ఉత్పత్తిని ప్రారంభించవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.అయితే ఇక్కడ దొరికినది సహజవాయువు.. ఇందులో ప్రధానంగా మీథేన్ ఉంటుంది. దీనిని ఎక్కువగా విద్యుత్ ఉత్పత్తి, పరిశ్రమలు, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కోసం ఉపయోగిస్తారు. అయితే మనం సిలిండర్లలో వాడే ఎల్పీజీ లో ప్రొపేన్, బ్యూటేన్ వంటి వాయువులు ఉంటాయి. ఇవి ముడి చమురు శుద్ధి ప్రక్రియలో ఎక్కువగా లభిస్తాయి. ఇక భారత్ లో వంటగ్యాస్ వినియోగం చాలా ఎక్కువ అన్న విషయం తెలిసిందే. మన దేశ అవసరాల కోసం దాదాపు 50 శాతంకు పైగా ఎల్పీజీని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.. దండేవాలాలో లభించిన నిల్వలు ప్రాంతీయ అవసరాలకు, స్థానిక పరిశ్రమలకు బాగా సరిపోతాయి.. కానీ దేశవ్యాప్త ఎల్పీజీ కొరతను తీర్చేంత స్థాయిలో నిల్వలు లేవు.

# ఉద్యోగ మేళాల ద్వారా నిరుద్యోగులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి : జిల్లా కలెక్టర్ హరిత




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులు ఉద్యోగ మేళాలను సద్వినియోగం చేసుకొని కెరీర్ అవకాశాలు మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. శనివారం సమీకృత సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన వారోత్సవాల సమారోపం కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. పలు కార్పొరేట్ కంపెనీలు ఆకర్షణీయమైన వేతనాలతో నియామకాలు చేపడుతున్నాయని, మే 5న ఆదిలాబాద్‌లో జరిగిన జాబ్ మేళాలో అసిఫాబాద్ జిల్లా నుండి 11 మంది యువతీయువకులు ఎంపికయ్యారని తెలిపారు.మే 18 నుండి 23 వరకు నిర్వహించిన యువజన వారోత్సవాల్లో రోజువారీ వివిధ కార్యక్రమాలు జరిగాయి. మే 21న క్రీడాదినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్యోగాలు సాధించిన 11 మందికి నియామక పత్రాలు, క్రీడా పోటీల విజేతలకు షీల్డ్‌లు, ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లా యువజన క్రీడల శాఖాధికారి అష్ఫక్ అహ్మద్, జిల్లా పారిశ్రామిక మేనేజర్ అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# భూముల విలువల పెంపు వివరాలు మే 25లోగా నమోదు చేయాలి

**సీసీఎల్ఏ కమిషనర్**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువల పెంపు వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, సబ్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మే 25లోగా భూముల విలువల పెంపు వివరాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ చైర్మన్‌గా, జడ్పీ సీఈఓ, మునిసిపల్ కమిషనర్లు సభ్యులుగా; గ్రామీణ ప్రాంతాల్లో రాజస్వ మండల అధికారి చైర్మన్‌గా, తహశీల్దార్లు, మండల ప్రజా పరిషత్ అధికారులు సభ్యులుగా కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆర్డీఓ లోకేశ్వరరావు పాల్గొని మే 25న కలెక్టరేట్‌లో కమిటీ సమావేశాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఆదిమ గిరిజనుల సమగ్ర అభివృద్ధికి జనభాగీదారి అభియాన్

**గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం రాసిమెట్ట గ్రామపంచాయతీ పరిధిలోని మంగూగూడలో జనభాగీదారి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిమ గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మన్ కార్యక్రమం ద్వారా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి తెలిపారు. వ్యక్తిగత, సామూహిక అభివృద్ధితో పాటు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు.గ్రామస్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి అంశాల్లో గిరిజనులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాల లబ్ధి అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కోటారి గ్రామంలో ఏర్పాట్ల పరిశీలన

### ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం, హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ నితికా పంత్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జూన్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కెరమెరి మండలం కొరారి గ్రామ పంచాయతీ ఫరిదిలోని కొత్తగూడ గ్రామంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్ యువరాజు మార్మాట్ సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమ స్థలాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రాక దృష్ట్యా ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని కూడా పరిశీలించి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ స్థలాలు, రహదారుల మరమ్మతులు, తాగునీరు, విద్యుత్, బారికేడింగ్, ట్రాఫిక్ మళ్లింపు వంటి అంశాలపై శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ పర్యటనలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ తో పాటు పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనిల్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, సిద్దిపేట జిల్లా :**
శనివారం నాడు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి. కలిసిన వారిలో యువజన కాంగ్రెస్ నాయకులు ముకుంద్ రెడ్డి, అరుణ్, గౌతమ్ తదితరులున్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** "సేవాగుణంతో రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుని, ప్రజల పక్షాన నిర్భయంగా పోరాడుతూ ఎదిగిన మహోన్నత నాయకుడు యువజన కాంగ్రెస్ స్థాయి నుంచి రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకుని తెలంగాణ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజానేత, తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు హీరే కార్ శ్రీను ఆధ్వర్యంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, పెంచికలపాడు సర్పంచ్ పన్నాల మల్లికార్జు రెడ్డి, సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, మాజీ కౌన్సిలర్ నరసింహా, సుబ్బుర్ సిద్దేశ తదితరులు పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్లు పైసలు ఇవ్వకుంటే లోడ్ చేయడం లేదు


### జిల్లా, మండల అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలి....

### ఐకెపి కేంద్రంలో రైతు అవేదన



**హైదరాబాద్ పల్స్ న్యూస్,మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఐకెపి కేంద్రంలో బస్తాకు రెండు రూపాయలు ఇస్తేనే లారీ డ్రైవర్లు లోడ్ చేసుకుంటున్నారని లేకుంటే వడ్లను వదిలేసి వెళుతున్నారని ఒక రైతు తన ఆవేదనను శనివారం విలేకరులకు తెలిపారు. వివరాల్లోకి వెళితే... రాజపేట మండలం బసంతపురం గ్రామంలో రాపాక తిరుపతి సిసిలో వడ్లు పోయడం జరిగింది. సుమారు 15 రోజులు తర్వాత 21న వడ్లు లారీ రావడం జరిగిందన్నారు. సీరియల్ ప్రకారంగానే వడ్లు పోవడానికి మహిళా సంఘం అంగీకరించిందని, ఆరోజు రాత్రి 9 గంటలకు వడ్లు మొత్తం 133 బస్తాలు ఒక బస్తా 41 కిలో 300 గ్రాములు కాంట కావడంతో లారీలో నా వడ్లు 82 బస్తాలు లోడ్ చేసి పంపినట్లు తెలిపారు. మిగతా 51 బస్తాలు సిసిలో ఉన్నవి ఆరోజు నైటు హమాలికి పైసలు ఒక బస్తాకు 28 రూపాయలు అదనముగా లారీ డ్రైవర్ కు రెండు రూపాయలు అదనంగా కావాలని అడిగారన్నారు. ఎందుకు అని అడగగా సమాధానం లేదని, మరుసటి రోజు అనగా శుక్రవారం డీసీఎం రావడం జరిగిందని, పైసలు ఎందుకు అని అడిగానని నా వడ్లు 51 బస్తాలు పెట్టకుండా వేరే వాళ్ళవి డీసీఎం లోడ్ చేసి పంపించారన్నారు. నా వడ్లు ఎందుకు పంపలేదు అని అడగగా మొన్న రెండు రూపాయలు ఈరోజు మూడు రూపాయలు నువ్వు ఇవ్వలేదు, అందుకే వడ్లు పోలేదు. అందుకే నీవి ఆపినమని చెప్పారన్నారు. ఐకెపి కేంద్రంలో దళారీ వడ్లు తెచ్చి కాంటపెట్టడంతో మరి రైతులెక్కడికి పోవాలన్నారు. కేంద్రంలో దళారులు కమిషన్ తో పనులు చేసుకుంటున్నారని జిల్లా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలన్నారు.

# భారత్‌ను చూసి నేర్చుకో..! అమెరికా మంత్రికి ఇరాన్ చురకలు




భారత్‌లో అధికారిక పర్యటనకు విచ్చేసిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోకు ఇరాన్ నుంచి ఊహించని కౌంటర్ ఎదురైంది. ఆయన పర్యటనను ఉద్దేశిస్తూ భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయాలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తీవ్ర వ్యంగ్యాస్త్రాలు గుప్పించాయి. భారత్‌లో అడుగుపెట్టిన ఆయన ఇక్కడి ప్రజల నుంచి 'సభ్యత' నేర్చుకోవాలంటూ చురకలు అంటించాయి. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే క్రమంలో శనివారం న్యూఢిల్లీ చేరుకున్న మార్కో రూబియో పర్యటనపై ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ స్పందించింది. అమెరికా మంత్రిని ఉద్దేశిస్తూ.. 'కొంచెం నేర్చుకో మిత్రమా.. 'సభ్యత క్రాష్ కోర్సు' ఇక్కడ ఉచితంగా దొరుకుతుంది" అని హిందీలో పోస్ట్ చేసింది.

**హైదరాబాద్ కాన్సులేట్ సుతిమెత్తని చురకలు**

మరోవైపు హైదరాబాద్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం కూడా అమెరికా మంత్రికి తనదైన శైలిలో ట్విట్టర్ వేదికగా చురకలు అంటించింది. 'హిందూ మహాసముద్రం అంత విశాలమైన హృదయాలు ఉన్న ప్రజలు నివసించే నాగరికత లోకి మీరు అడుగుపెట్టారని మీరు గుర్తిస్తారని ఆశిస్తున్నాం' అంటూ ట్వీట్ చేసింది. కాగా, భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసి, సరికొత్త దిశానిర్దేశం చేసేందుకు మార్కో రూబియో తొలిసారిగా అధికారిక పర్యటన నిమిత్తం భారత్ వచ్చారు. అయితే, ఆయన రాకతోనే అమెరికా – ఇరాన్ మధ్య ఉన్న వైరం సోషల్ మీడియా వేదికగా ఇలా సెటైర్ల రూపంలో బయటపడటం నెట్టింట ఆసక్తికరంగా మారింది.

# ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే మా లక్ష్యం...

### మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీవాణి రవికుమార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పట్టణంలోని 2వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ శనివారం బోరు వేసే పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో, కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ... వార్డులో నీటి కొరత తీర్చేందుకు వెంటనే బోరు మంజూరు చేశాం. " ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే మా లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలీశెట్టి అనిల్, కాంగ్రెస్ నాయకులు, స్థానికులు, వార్డ్ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

# రెండు రాష్ట్రాల కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ ఉపాధ్యక్షులుగా బస్వ శ్రీకాంత్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రానికి చెందిన బస్వ సుగుణ – సత్యనారాయణ ల కుమారుడు బస్వ శ్రీకాంత్, ప్రముఖ ఆర్థిక సంస్థ కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్సు లో ఏపీ, తెలంగాణ జోన్‌కు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొందారు. ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ గ్రూప్‌కు చెందిన బస్వ శ్రీకాంత్ తన ప్రతిభ, కృషి, సమర్థ నాయకత్వంతో ఈ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీకాంత్‌కు అభినందనలు తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, జహీరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రోడ్లు/భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి శనివారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో, ముఖ్యంగా రహదారులు భవనాల రంగాన్ని అద్భుతమైన ప్రగతి పథంలో నడిపించడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రజాసేవకే అంకితమైన వారి నాయకత్వం రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. గౌరవనీయులు, ప్రజానేత కోమటిరెడ్డి వెంకటరెడ్డికి భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజాసేవలో నిరంతరం ముందడుగు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం.. బీజేపీ స్టేట్ చీఫ్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, తెలంగాణ బ్యూరో :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ పాలకుల దారిలో నడుస్తోందనే భావన ప్రజల్లో బలపడుతోందని, కొత్త ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల డీపీఆర్‌లు తయారు చేస్తూ, ప్రజల సంక్షేమం కన్నా తమ స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని మరింత అప్పుల బారిన పడేస్తూ, ప్రజలపై భారం మోపే పరిస్థితి తీసుకొస్తున్నారని మండిపడ్డారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రైతుల ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మక్క, జొన్నతో పాటు ఇతర పంటలను కూడా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఆ హామీలను నిలబెట్టుకోలేక రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సరైన సమాచారం ఇవ్వకుండా, కొనుగోళ్లలో ఆలస్యం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రైతులను మోసం చేయడం మానుకొని, రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మోసపూరిత రాజకీయాలను ఇక నమ్మవద్దని కోరారు. ప్రధాని మోడీ 12 ఏళ్లుగా దేశానికి నిజాయితీ, అవినీతి రహిత పరిపాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి ఒక అవకాశం ఇస్తే పారదర్శకతతో కూడిన, అవినీతి రహితమైన, ప్రజల సంక్షేమాన్ని ముందుంచే పరిపాలన అందిస్తామన్నారు.

# సీఎం ను ఆలేరుకు ప్రత్యేక నిధులు కోరిన మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ యాదగిరిగుట్ట పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని మర్యాదపూర్వకంగా కలివడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. ఈ విషయమై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని, ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.

# ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే మా లక్ష్యం...

## మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీవాణి రవికుమార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పట్టణంలోని 2వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ శనివారం బోరు వేసే పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో, కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ... వార్డులో నీటి కొరత తీర్చేందుకు వెంటనే బోరు మంజూరు చేశాం. " ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే మా లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలీశెట్టి అనిల్, కాంగ్రెస్ నాయకులు, స్థానికులు, వార్డ్ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

# బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు...




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా యాదగిరిగుట్టలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మున్సిపల్ మహిళ కార్మికులకు, చీరలు పంపిణీ, చేయడం జరిగింది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎల్లప్పుడూ పెదలకు అండగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందారని. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# చెన్నారావు సేవా కార్యక్రమానికి తిరుమలకుంటలో అపూర్వ స్పందన

**30 దైవాల ఘన ఊరేగింపుతో భక్తి పారవశ్యం**

**దైవాలకు నీళ్లు అరబోసి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించిన భక్తులు**



**అశ్వారావుపేట, హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23 :** అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామ పంచాయతీలో కొనా రోశయ్య, కొనాకళ్ల నాగయ్య, పామర్తి వెంకటరమణ, గొల్లపల్లి వెంకన్నబాబు గ్రామ ప్రజల సహకారంతో చెన్నారావు సేవా కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ యువత, మహిళలు, పెద్దలు సమిష్టిగా కృషి చేశారు. చెన్నారావు సేవా కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 30 దైవాల ఊరేగింపు గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. డప్పుల మోగింపులు, భక్తి గీతాలు, హారతుల నడుమ దైవాలను గ్రామ వీధుల గుండా ఊరేగించారు. దైవాలను ఊరేగిస్తూ వస్తుండగా భక్తులు ఎవరికి వారు దైవాలపై నీళ్లు అరబోసి, దన్నం పెట్టుకుని, కొబ్బరికాయలు కొట్టి నమస్కారం చేసుకుంటూ భక్తి భావాన్ని చాటుకున్నారు. గ్రామంలోని ప్రతి వీధిలో భక్తి పారవశ్యం కనిపించింది.సాయంత్రం వరకు కొనసాగిన ఈ ఊరేగింపులో మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నైట్ వాలీబాల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై 30 దైవాలను ప్రతిష్ఠించి సుమారు రెండు గంటలపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై సేవలను తిలకించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల బీఆర్ఎస్ కీలక నాయకులు కాసాని చంద్రమోహన్, డా. భూక్యా ప్రసాద్ రావు సేవా కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. గ్రామ సంప్రదాయాలను యువత ముందుకు తీసుకెళ్తుండడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తమ వంతు సహాయంగా చెరో రూ.5,000 ఆర్థిక సాయం అందజేసి సేవా కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు.అలాగే బిర్రం వెంకటేశ్వరరావు బియ్యం విరాళంగా అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తి భావం, సేవా తత్వం ఈ కార్యక్రమ విజయానికి కారణమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బొల్లుకొండ చెన్నారావు, సున్నం



రామలక్ష్మయ్య, జుజ్జురి సత్యనారాయణ, పానుగంటి లక్ష్మణరావు, మాడి ముత్యాలరావు, మోడియం జగనద్ధాం, కొనకళ్ల శ్రీనివాస్, మడకం ముత్యాలరావు, సిరిబోత్తుల సాంబయ్య, కొనకళ్ల రామలింగయ్య, పానుగంటి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో విజయవంతం చేశారు.

## వడదెబ్బ మృతుల కుటుంబాలకు

# 4లక్షల పరిహారం ప్రకటించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత కారణంగా వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వడదెబ్బ వల్ల మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం అందజేస్తామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో ఎండలు, వడగాలుల పరిస్థితులపై మంత్రి పొంగులేటి అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు.

**వచ్చే మూడురోజులు ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి: మంత్రి పొంగులేటి**

రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో వచ్చే మూడు రోజులు ప్రజలంతా మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు అత్యవసరం లేనిదే బయటకు రాకుండా ఉండాలని సలహా ఇచ్చారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పబ్లిక్ ప్లేసెస్ లో మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.వడదెబ్బ బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.

ప్రజల ఆరోగ్యం మా ప్రాధాన్యత అన్న మంత్రి పొంగులేటి
మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం మా ప్రాధాన్యత అని వివరించారు. వడదెబ్బకు గురై ప్రాణాలు



కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి కష్టాలను కొంతైనా తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది అని తెలిపారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఎండల తీవ్రత సాధారణం కంటే ఎక్కువగా ఉందన్నారు. ఇప్పటికే వివిధ జిల్లాల్లో డజన్ల సంఖ్యలో వడదెబ్బ మరణాలు నమోదయ్యాయన్నారు.

**వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రజలు పాటించాలి**

ఈ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమై చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రజలు పాటించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య ఎండలో బయటకు రావద్దన్నారు. నీరు, ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ తగిలినట్లు అనిపిస్తే వెంటనే సమీప ఆస్పత్రికి వెళ్లాలన్నారు.

**అన్ని జిల్లాలలోనూ అవగాహనా కార్యక్రమాలు**

తేలికపాటి రంగు దుస్తులు ధరించాలని, తలకు రుమాలు కట్టుకోవాలని సూచించారు.ప్రభుత్వం ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుని, అన్ని జిల్లాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తోందని మంత్రి పొంగులేటి అన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలోని ఈ చర్యలు వడదెబ్బ మరణాలను తగ్గించడంలో సహాయపడతాయని అధికారులు సైతం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్.సి.హెచ్.పి విభాగాలలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్

## సమావేశాలలో పాల్గొన్న డైరెక్టర్ పి అండ్ పి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** కొత్తగూడెం ఏరియా లో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ నిర్వహిస్తున్న సమావేశాలలో భాగంగా ఉదయం 7 గంటలకు ఏరియా వర్క్ షాప్ ఆర్.సి.హెచ్.పి విభాగాలలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా డైరెక్టర్ పిడపి కె.వెంకటేశ్వర్లు ఏరియా జిఎం ఎం .షాలెమ్ రాజు విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ముందుగా డైరెక్టర్ పిడపి కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంస్థ యొక్క ప్రస్తుత పరిస్థితులు, బహిరంగ మార్కెట్లో నెలకొన్న పోటీ, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఉత్పత్తి ప్రక్రియలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించి, విధుల పట్ల నిబద్ధతతో పని చేయాలని సూచించారు. సమయపాలన, రక్షణ నియమాల పాటింపు సమర్ధవంతమైన పనితీరుతో అధిక ఉత్పత్తి సాధించవచ్చని తెలిపారు. తదుపరి ఏరియా జిఎం ఎం. షాలెమ్ రాజు మాట్లాడుతూ సంస్థ ఆర్థిక వ్యవహారాలు, లాభనష్టాలు, నాణ్యత, రక్షణ, సంక్షేమ కార్యక్రమాలు వంటి అంశాలపై వివరించారు. సంస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలు, గనుల పరిస్థితులు, పోటీ పరిస్థితులపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు.ప్రతి ఉద్యోగి ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని, సంస్థ అభివృద్ధే ఉద్యోగుల భవిష్యత్‌కు బలమని వివరించారు. ఉత్పత్తి పెంపుతో పాటు నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించడం ద్వారా మార్కెట్లో సింగరేణి బొగ్గుకు మరింత ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశము సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది.ఈ సమావేశంలో డైరెక్టర్ పిడపి కె.వెంకటేశ్వర్లు ఏరియా జిఎం ఎం . షాలెమ్ రాజు, వి.కె.సి.ఎం ప్రాజెక్టు ఆఫీసర్ ఎం వి




నరసింహరావు, ఏజిరఎం (ఫైనాన్స్) బీబత్స, డి.జి.ఎం. (ఐఈడి) యోహన్, డిజిఎం (ఈడఎం) లక్ష్మణమూర్తి, పర్సనల్ మేనేజర్ ఎల్ .తిరుపతి , డిజిఎం (ఈడఎం) క్రిస్టోఫర్ , ఇంచార్జ్ హెచ్.ఓ.డి (క్వాలిటీ ) అభిలాష్, ఎస్ఈ (ఈ ఢఎం) అజ్మీర శ్రీనివాస్, (ఏఐటీయూసని) బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, (ఐఎన్టీయూసి) వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, ఇతర విభాగాల అధికారులు యూనియన్ నాయకులు, పిట్ సెక్రెటరీ లు, ఉద్యోగులు,అప్రంటీస్ లు పాల్గొన్నారు.

# రోగుల వివరాలు మెడికల్ డేటా సిద్ధం చేయండి..

**ప్రజా పాలనలో పకడ్బంది ప్రణాళికతో వైద్య సదుపాయాలు అందించాలి**

**కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్**




**జహీరాబాద్ మే 23 హైదరాబాద్ పల్స్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలను మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారని మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ ప్రణాళిక కొనసాగుతోందని ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన ముఖ్యమైన సేవల మెరుగుదల ఆసుపత్రులలో మౌలిక వసతులు, మందుల లభ్యత మరియు వైద్య సేవలను అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లాలని కోహిర్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ ఆదేశించారు.మెడికల్ డేటా అనుగుణంగా ప్రత్యేకంగా రోగుల వివరాలు మెడికల్ డేటా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.ఆరోగ్య వారోత్సవాలు ఈ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వైద్య అధికారులు హెల్త్ వీక్స్ ఈట్ రైట్ వాక్ ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని పరిశుభ్రత డ్రైవ్ ఆసుపత్రిలో మరియు ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుధ్యం, పరిశుభ్రత ఉండేలా ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగే విదంగా వైద్య అధికారులు చోరువ తీసుకోవాలని ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఎటువంటి సమస్యలు రాకుండ వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.హన్నాన్ జావీద్,ఆయా వార్డుల కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది,మాజీ ఎంపీపీ ఎండీ శవ్కత్ అలీ,కోహిర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ. శంషార్ అలీ తదితరులు పాల్గొన్నారు.



### ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

# ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ తుకారం రాథోడ్

**విధులకు గైర్హాజరు అయిన డాక్టర్ సిబ్బందికి మెమో లు జారీ**

**గడువు ముగిసిన మందుల నిల్వపై ఫార్మసిస్టు పై ఆగ్రహం**

**పేషెంట్లకు స్టెరాయిడ్ ఇంజక్షన్లు ఇస్తున్న ఎం ఎల్ హెచ్ పి**

**నర్సింగ్ ఆఫీసర్ కు మెమోలు జారీ**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** మండల పరిధిలోని ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధులకు గైర్హాజరు అయిన డాక్టర్ దేవేందర్, హెల్త్ సూపర్వైజర్ భీమ్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ బుచ్చయ్య కు మెమోలు జారీ చేశారు. అదేవిధంగా గడువు ముగిసిన మందులు నిల్వ ఉండడం పై ఫార్మసి ఆఫీసర్ రోజా రమణి కి మెమో జారీ చేశారు. రికార్డులు రిజిస్టర్లు సరిగా నిర్వహించక పోవడంతో విధులలో నిర్లక్ష్యం వహించిన నర్సింగ్ ఆఫీసర్ సంధ్యారాణి కి మెమో జారీ చేశారు, పి హెచ్ సి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి నెల మూడవ గురువారం శ్రమదానం సమిష్టి భోజనం కార్యక్రమం నిర్వహించుకోవాలని, తద్వారా పీహెచ్సీ పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగించుకొని శుభ్రపరచుకోవాలని సూచించారు. అనంతరం ఆయన హాస్పిటల్ లోని ప్రతి గదిని తనఖిలో భాగంగా ఫార్మసీ, లేబరేటరీ, వార్డ్ లేబర్ రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అత్యవసరమైన మందుల నిల్వలను బోర్డుపై కనిపించేలాగా వ్రాయించలని ఫార్మసిస్ట్ రోజా రమణికి ఆదేశించారు. అత్యవసరైన మందులు నిల్వలు, పాముకాటు తేలుకాటు కుక్క కాటు మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేసాను ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు, చిన్నపిల్లలకు వేసే వ్యాక్సిన్ నిల్వలపై అరా తీశారు. కారేగట్టు గ్రామంలో నిర్వహిస్తున్న రొటీన్ ఇమ్యూనిజేషన్ ప్రక్రియను తనిఖీ చేసి గర్భిణులకు అందిస్తున్న సేవలపై వాకబు చేశారు, గర్భిణీలో రక్తహీనతను తగ్గించడానికి సమతుల ఆహారం తీసుకోవాలని క్రమం తప్పకుండా చిన్నచిన్న వ్యాయామం యోగ చేయడం ద్వారా సాధారణ కాన్పు అయ్యే అవకాశాలు మెరుగు పరుచుకోవాలని, గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్యాధికారి స్పెషలిస్ట్ డాక్టర్ చెకప్ చేయించు కోవాలని తెలియజేశారు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో ఏ ఏ వ్యాక్సిన్లు వేస్తున్నారో వ్యాక్సిన్ వేయడం వలన ఏ ఏ వ్యాధులు రాకుండా నివారించవచ్చు అనే విషయాలను పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలని ఆదేశించారు. ఎం ఎల్ హెచ్ పి లు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించాలని ప్రతిరోజు హెల్త్ వెల్నెస్ యాక్టివిటీస్ నిర్వహించాలని, గర్భిణీ లకు అందరికీ చిన్నచిన్న వ్యాయామాలు చేయించాలని తెలియజేశారు. అనంతరం ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న 108 వాహనంలో ఉన్న మందులు, ఆక్సిజన్ సిలిండర్, బిపి ఆపరేటర్, ఇతర పరికరాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్ ప్రోగ్రాం ఆఫీసర్, రాంప్రసాద్ హెచ్ ఈ ఓ, వినయ్ కుమార్ ఎం ఎల్ హెచ్ పి, సడాల దేవి హెచ్ వి, జ్యోతి, సంధ్యారాణి, రోజా రమణి, పాల్గొన్నారు.



# మొక్కజొన్న నిల్వలు వెంటనే గోదాములకు తరలించాలి

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న మొక్కజొన్న కొనుగోలు, నిల్వ, లోడింగ్ రవాణా ప్రక్రియలను పరిశీలించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో ప్రస్తుతం 117 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న నిల్వ ఉన్నదని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మొక్కజొన్న నిల్వలు ఎక్కువకాలం కొనుగోలు కేంద్రంలో ఉండకుండా వెంటనే గోదాములకు తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు తీసుకొస్తున్న మొక్కజొన్నను సకాలంలో కొనుగోలు చేసి వేగవంతంగా లోడింగ్ పూర్తి చేయాలని సూచించారు.ముఖ్యంగా రవాణా వాహనాలు, హమాలీల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. లారీల కొరత లేదా హమాలీల సమస్యల కారణంగా తరలింపు ప్రక్రియలో జాప్యం జరగకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులకు సూచించారు. రవాణా శాఖ అధికారులను అడిగి లారీల అందుబాటు, లోడింగ్ పనుల పురోగతి, రోజువారీ తరలింపు సామర్థ్యం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అవసరమైతే అదనపు వాహనాలు సమకూర్చి మొక్కజొన్న నిల్వలను వేగవంతంగా తరలించాలని ఆదేశించారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని నిల్వ ఉన్న మొక్కజొన్న తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతులకు తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి రైతులకు సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బంది హాజరు శాతం, వైద్య సేవల నిర్వహణ, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.తనిఖీల సందర్భంగా మెడికల్ అధికారి తరుణ్ అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో ఎందుకు లేరని సిబ్బందిని ప్రశ్నించి వివరణ కోరారు. సంబంధిత శాఖ అధికారులను దీనిపై పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టికలు, రిజిస్టర్‌లను పరిశీలించి ప్రతి ఉద్యోగి విధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గైర్హాజరైన సిబ్బంది సెలవుల వివరాలు, డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న వారి సమాచారం తదితర అంశాలపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. అవుట్ పేషెంట్ విభాగం, పరీక్షల గది, మందుల నిల్వ గది, ఇన్ పేషెంట్ విభాగాలను పరిశీలించిన కలెక్టర్ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వడదెబ్బతో చికిత్స పొందుతున్న రోగులను ప్రత్యేకంగా పరామర్శించి వారికి అందుతున్న వైద్య సదుపాయాలు, మందులు, పర్యవేక్షణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో వడదెబ్బ తగిలిన వారికి ఎప్పటికప్పుడు అందుబాటులో వైద్య సేవలు ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మందులు, ఐవీ ఫ్లూయిడ్స్, పడకలు అందుబాటులో ఉంచి అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని సూచించారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ ఉషారాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నా అయ్యా జాగీరు కాదు..

# నేనొక చిన్న ఉద్యోగిని : జగ్గారెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, సంగారెడ్డి ప్రతినిధి:** కాక్రోచ్ ఉద్యమానికి రాహుల్ గాంధీ మద్దతివ్వాలని.. కాక్రోచ్ గురించి చెప్పేది.. చెప్పాల్సింది ఆయనేనని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ తన అయ్య జాగీరు కాదని.. తానొక చిన్న ఉద్యోగినని వ్యాఖ్యానించారు. మతం పేరు వాడుకొని, ఓట్లు చోరీ చేసి బీజేపీ ఎన్నికల్లో గెలుచుకుంటూ వస్తుందని విమర్శించారు. ప్రధాని మోదీకి అహంకారం పెరిగిందన్నారు. తాను సీతారాముల కళ్యాణం బ్రహ్మాండంగా చేస్తానన్నారు. కానీ దేవుడి పేరిట ఓట్లు అడగనని స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

**రాజ్యాంగం దేశ ప్రజలకు కవచం లాంటిది..**

రాహుల్ గాంధీ మాట్లాడిన సంవిధాన్ బచావ్ కీలకమైన అంశం. ప్రజలు జాగ్రత్తగా ఉండండి అని చెప్తున్నారు. దేశ ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే రాహుల్ గాంధీది. రాజ్యాంగం దేశ ప్రజలకు కవచం లాంటిది. మహాభారతంలో కర్ణుడికి కవచ కుండలాల లాగా. కవచ కుండలాలు ఉన్నంత కాలం కర్ణుడికి ప్రమాదం లేదు.

ఎప్పుడైతే వాటిని దానం ఇచ్చాడో చావు ప్రయాణం మొదలైంది. ప్రజలకు కూడా రాజ్యాంగం అట్లనే రక్షణ. రాహుల్ గాంధీ కూడా రాజ్యాంగం గురించి అదే చెప్తున్నారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

**అప్పుడు బీజేపీ లేదు.. మోదీ లేదు..**


ఎన్నికల కమిషన్ ద్వారా తొలిసారి నెహ్రూ ప్రధాని అయ్యారు. ప్రజలకు అవసరమైన వ్యవస్థలు సిద్ధం చేశారు. బ్యాంకులను జాతీయకరణ చేసింది ఇందిరా గాంధీ. పేదల వరకు బ్యాంకులను అందుబాటులోకి తెచ్చింది ఇందిరా గాంధీ. ప్రతీ పేదకు భూమి, ఇల్లు ఇచ్చారు. రాజీవ్ గాంధీ వచ్చి ఐటీకి బీజం వేశారు. యువతకు ఓటు హక్కు ఇచ్చింది రాజీవ్ గాంధీ. అప్పుడు బీజేపీ లేదు, మోదీ లేదు. అప్పటికే అభివృద్ధి బీజం వేశారు. గాంధీ కుటుంబం పాలనలో సుపరిపాలన అందింది. 2014లో మోదీ ప్రధాని అయ్యాక.. 2019లో ఎన్నికల కమిషన్ ను అడ్డం పెట్టుకుని గెలిచారు. ఓటు చోరీకి గురైంది. రాహుల్ గాంధీ ప్రజల్ని అప్రమత్తం చేసే పనిలో ఉన్నారు. ప్రజలు తమకు నచ్చిన వారికి స్వేచ్ఛగా ఓటు వేసినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుంది. బీజేపీ ఓట్లు దొంగతనం చేసి అధికారంలోకి వస్తున్నారు. ప్రజలు బీజేపీ మోసాన్ని గుర్తించాలి. బీజేపీ ఇప్పుడు మతం పేరుతో కొంత.. దొంగ ఓట్లతో కొంత గెలుస్తుంది. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కొల్లగొడుతుంది. బీజేపీ అధికారంలోకి రాకముందు రూ.54 లక్షల కోట్లు అప్పు ఉండే. ఇప్పుడు రూ.147 లక్షల కోట్లు అప్పు పెరిగింది. ఇది దేశ ప్రజలు గమనించాలి అని ఆయన కోరారు.

**రాజ్యాంగం ఎలా ఎత్తేయాలనేదే వాళ్ల ఆలోచన..**

రాహుల్ గాంధీ కుటుంబం ఏ రోజు కూడా ఓట్ల కోసమో, అధికారం కోసమో పని చేయదు. ఎప్పుడూ దేశ ప్రజలు బాగుండాలని ఆలోచిస్తారు. గాంధీ కుటుంబం ఆస్తులే కాదు.. ప్రాణ త్యాగం కూడా చేశారు. ఉపాధి హామీ లాంటి పథకాలు పేద కుటుంబాలకు మేలు చేయాలనే చేశారు. మీరు వాడే ఫోన్ లు తెచ్చింది రాజీవ్ గాంధీ. మోదీ ఏం చేశారు? యుద్ధం చేశారు అంటారు.. యుద్ధం ఎవరికి లాభం? పేదలకు భూములు ఇచ్చిన ఇందిరా గాంధీని మర్చిపోతున్నారు. దేశ ప్రజలకు మోదీ 11 ఏండ్లలో ఏం చేశారో చెప్పాలి? ఒకటి ఓటు చోరీ.. రాజ్యాంగం ఎలా ఎత్తివేయాలి అనేదే వాళ్ల ఆలోచన అని జగ్గారెడ్డి ఆరోపించారు.

**శివాజీకి మతం పులిమారు..**

బీజేపీ వాళ్లు మాట్లాడితే హిందువు అంటారు. నేను సీతారామ కళ్యాణం బ్రహ్మాండంగా చేస్తా. తెలంగాణ బీజేపీ నేతలు ఒక్కరైనా చేస్తారా? నేను కళ్యాణం చేసినా రాముడి పేరుతో ఓట్లే అడగను. ప్రజలు మీ మత్తులో పడ్డారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నారు. కానీ ఒక్క పోరడు అడగడు. పిల్లలకు శివాజీ అంటారు. శివాజీ మహారాజ్ దగ్గర మంత్రిగా చేసింది ఎవరో తెలుసా.. ఒక ముస్లిం. ఇప్పుడు శివాజీకి మతం పులిమారు.




**తెలంగాణలో 12 ఎంపీ సీట్లు గెలిపించండి..**

నెహ్రూ, ఇందిరా గాంధీ కట్టిన స్కూల్ లోనే బీజేపీ నేతలు చదువుకున్నారు. రాహుల్ గాంధీనీ వచ్చే ఎన్నికల్లో ప్రధాని చేయాలి. తెలంగాణలో 12 పార్లమెంట్ సీట్లు గెలిచి పంపాలి. ఏపీలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కావద్దంటే కాంగ్రెస్ కి 18 సీట్లు ఇవ్వండి. ప్రత్యేక హోదా, పోలవరం పూర్తి కావాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలి.చంద్రబాబు, జగన్ వల్ల అది సాధ్యమే కాదు. ఓట్లను ఖరాబ్ చేసుకోకండి. దేవుడు కూడా ఓటును సద్వినియోగం చేసుకోండి అనే చెప్తారు.

**బీజేపీ డూప్లికేట్ అని తేలిపోతుంది..**


300 ఎంపీ సీట్లు కాంగ్రెస్ కి ఇవ్వండి. దేశాన్ని, రాజ్యాంగాన్ని రాహుల్ గాంధీ కాపాడతారు. కాక్రోచ్ ఉద్దేశం ఏందో తెలియదు. నెహ్రూ నుండి ఇప్పటి పాలన వరకు పోల్చండి. బీజేపీ డూప్లికేట్ అని తేలిపోతుంది. కాంగ్రెస్ నా అయ్యా జాగీరు కాదు. కాక్రోచ్ ఉద్యమంకి రాహుల్ గాంధీ మద్దతు ఇవ్వాలి. నేను కాంగ్రెస్ లో చిన్న ఉద్యోగం చేస్తున్న. పార్టీ రాహుల్ గాంధీది. కాక్రోచ్ గురించి చెప్పేది.. చెప్పాల్సింది రాహుల్ గాంధీనే. మోడీకి అహంకారం పెరిగింది. పాలన మీద పట్టులేదు. ప్రజలు ఏం చెప్పినా నమ్ముతారని అనుకుంటున్నారు. రాముడు కాకుంటే కృష్ణుణ్ణి ముందు పెట్టొచ్చు అని అహంకారం. అహంకార నాయకులకు కాలం నిర్ణయిస్తుంది.



# రాఘవ్ చద్దాకు కేంద్రం కీలక పదవి..! బీజేపీ మార్క్ రివార్డ్..!

పార్లమెంట్ లో సామాన్యుల తరఫున ప్రశ్నలు అడిగి దేశం దృష్టిని ఆకర్షించిన ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా.. తాజాగా ఆ పార్టీని వీడి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇందుకు ప్రతిగా ఇవాళ కేంద్రం ఆయన్ను కీలక పదవిలో నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆప్ నుంచి బీజేపీలో చేరినందుకు ఇచ్చిన గిఫ్టేగా ఇది అంటూ రాఘవ్ చద్దాపై సెటైర్లు పడుతున్నాయి.ఎంపీ రాఘవ్ చద్దాను రాజ్యసభ పిటిషన్ల కమిటీకి ఛైర్మన్ గా నియమిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. పిటిషన్ల కమిటీని పునర్వ్యవస్థీకరించిన తర్వాత.. రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్.. ఆ కమిటీకి సభలోని 10 మంది సభ్యులను నామినేట్ చేశారు. అనంతరం రాఘవ్ చద్దా కమిటీ ఛైర్మన్‌గా నియమితులయ్యారని రాజ్యసభ నోటిఫికేషన్ లో తెలిపింది. ఈ కమిటీని రాజ్యసభ ఛైర్మన్ మే 20 నుంచి అమల్లోకి వచ్చేలా పునర్వ్యవస్థీకరించారని అందులో పేర్కొన్నారు.ఇప్పుడు చద్దా ఛైర్మన్ అయిన రాజ్యసభ పిటిషన్ల కమిటీలో ఆయనతో పాటు ఎంపీలు హర్ష్ మహాజన్, గులాం అలీ, శంభు శరణ్ పటేల్, మయంకుమార్ నాయక్, బీదా మస్తాన్ రావు యాదవ్, జెబి మాథర్ హిషాం, సుభాసిష్ ఖుంటియా, ర్వంగ్వ్రా నార్జరీ , పి. సంతోష్ కుమార్ ఉన్నారు. ఏప్రిల్ 26న రాఘవ్ చద్దా మరో ఆరుగురు ఆప్ రాజ్యసభ ఎంపీలతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆప్ తన మూల సూత్రాలు, విలువలకు పూర్తిగా దూరమైందని ఆయన ఆరోపించారు. అవినీతిని నిర్మూలిస్తామని గంభీరమైన ప్రతిజ్ఞతో ఏర్పడిన పార్టీయే నేడు అవినీతిపరులు, రాజీపడిన వ్యక్తుల చేతుల్లోకి దారుణంగా పడిపోయిందన్నారు. వారి తప్పులలో భాగస్వామి కావడం ఇష్టం లేక సుమారు ఏడాది క్రితమే తాను ఆప్ కు దూరమయ్యానని కూడా ఆయన తెలిపారు

# గెస్ట్ ఉపాధ్యాయ ఉద్యోగాల దరఖాస్తుల ఆహ్వానం



**జహీరాబాద్ మే 23 హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ (హోతి-కె) ని బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పలు గెస్ట్ ఉపాధ్యాయ (అతిథి అధ్యాపక) పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. జేఎల్ : మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జూలజీ, పీజీటీ : తెలుగు, మ్యాథ్స్, బయో సైన్స్, ఇంగ్లీష్, హిందీ, టీజీటీ : ఇంగ్లీష్, మ్యాథ్స్.అర్హతలు మరియు దరఖాస్తు గడువు:పోస్టులను బట్టి సంబంధిత సబ్జెక్టులలో డిగ్రీ/పీజీతో పాటు బి.ఎడ్, టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలతో ఈ నెల 31వ తేదీ (31-05-2026) సాయంత్రం 5:00 గంటల లోపు హోతి-కె గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూన్ 2వ తేదీ (02-06-2026) ఉదయం 10:00 గంటల నుండి డెమో కం ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.తెలంగాణ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలుర), లింగంపల్లి, మునిపల్లి మండలం, సంగారెడ్డి జిల్లా.అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురుకులాల యాజమాన్యం కోరింది.

# సీఎం ను ఆలేరుకు ప్రత్యేక నిధులు కోరిన మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ యాదగిరిగుట్ట పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని మర్యాదపూర్వకంగా కలివడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. ఈ విషయమై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని, ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక



# 'ప్రధాని మోదీ ఇంటిపై పాక్ డ్రోన్లు?'



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23 :** పాకిస్థాన్ హోంమంత్రి మొహ్సిన్ నఖ్వీ మరోసారి ఇండియాను ఉద్దేశించి అత్యంత హాస్యాస్పదమైన, బడాయి కామెంట్స్ చేశారు. గతేడాది భారత్-పాక్ దేశాల మధ్య జరిగిన 4 రోజుల సైనిక ఘర్షణను ప్రస్తావిస్తూ.. తమ సైన్యానికి చెందిన డ్రోన్లు ఏకంగా ఢిల్లీలోని భారత ప్రధాని నరేంద్ర మోదీ అధికారిక నివాసం పైవరకు వెళ్లాయని మొహ్సిన్ నఖ్వీ అన్నారు. అయితే ఈ కామెంట్లకు ఎలాంటి ఆధారం కానీ, కనీస సాక్ష్యాలు కానీ లేవు. గత 2025 మే 7 నుంచి 10 వరకు ఇరు దేశాల మధ్య తీవ్రమైన సైనిక ఘర్షణ జరిగిన మాట వాస్తవమే అయినప్పటికీ.. పాకిస్థాన్‌కు చెందిన ఏ ఒక్క ఆయుధం లేదా డ్రోన్ భారత రాజధాని సరిహద్దుల్లోకి కూడా ప్రవేశించలేకపోయిందనేది పచ్చి నిజం.

**భారత్‌ను వణికించామంటూ పాక్ మంత్రి బడాయిలు!**

ప్రస్తుతం సోషల్ మీడియాలో మొహ్సిన్ నఖ్వీకి సంబంధించిన ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఆయన గతేడాది జరిగిన యద్ధం గురించి మాట్లాడుతూ.. "భారత్, పాకిస్థాన్ దేశాలు తమ దాడుల కోసం డ్రోన్లను ఉపయోగించడం చరిత్రలో ఇదే మొదటిసారి. అంతకుముందు ఎప్పుడు ఘర్షణలు జరిగినా డ్రోన్లు వాడలేదు. భారత్ మాపై డ్రోన్ దాడులు చేసినప్పుడు వారి డ్రోన్లు మా నగరాల వైపు వచ్చాయి. అప్పుడు పాక్ సైన్యం అలర్ట్ అయి వాటిని కూల్చేసింది. కానీ ఆ తర్వాత మేము డ్రోన్లను ప్రయోగించినప్పుడు భారత్ వాటిని అడ్డుకోలేకపోయింది. మా డ్రోన్లు ఏకంగా ఢిల్లీ దాకా వెళ్లి అక్కడ భయాందోళనలు సృష్టించాయి" అంటూ మొహ్సిన్ నఖ్వీ నోటికొచ్చినట్లు వాగారు.

**డబ్బా కొట్టుకుంటున్న పాక్ నేతలు:**

భారత్‌పై ఇలాంటి నిరాధారమైన కామెంట్స్ చేసిన మొదటి పాకిస్థానీ మంత్రి మొహ్సిన్ నఖ్వీ మాత్రమే కాదు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ కూడా పలు సందర్భాల్లో.. ఆ 4 రోజుల యుద్ధంలో తామే గెలిచామని, భారత్‌ను ఓడించామని సొంత డబ్బా కొట్టుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో దారుణంగా దెబ్బతిన్నప్పటికీ.. పాక్ నేతలు మాత్రం ఇంటర్నెట్ వేదికగా తమకు తామే వీరులమంటూ వెన్ను తట్టుకుంటున్నారు.

**ఆ 4 రోజులు యుద్ధం ఎందుకు జరిగింది?**

గతేడాది ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్' ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా భారత వైమానిక దళం పాకిస్థాన్ ఆక్రమిత ప్రాంతంలోని ఉగ్రవాద స్థావరాలను టార్గెట్ చేస్తూ మెరుపు దాడులు చేసింది. భారత సైన్యం చేసిన ఈ దాడులకు బదులుగా పాక్ సైన్యం కూడా ఎదురుదాడులకు ప్రయత్నించింది. కానీ భారత రక్షణ వ్యవస్థను దాటి భారత సైన్యానికి ఎలాంటి పెద్ద నష్టాన్ని చేకూర్చడంలో పాక్ పూర్తిగా విఫలమైంది. నాలుగు రోజుల హోరాహోరీ పోరు తర్వాత, మే 10న ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. యుద్ధం ముగిసిన తర్వాత, భారత దాడుల వల్ల పాకిస్థాన్‌లో ఎంతటి భారీ నష్టం జరిగిందో చూపే పలు శాటిలైట్ ఫోటోలు, వీడియోలు ప్రపంచవ్యాప్తంగా బయటకు వచ్చి పాక్ పరువు తీశాయి.

విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

# ఇంటర్ విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.! కేబినెట్ ఆమోదం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలవుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు విస్తరించాలని నిర్ణయించింది. ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ ఆమోదం తెలిపింది. కాలేజీ ప్రారంభమైన తొలి రోజే నుంచే ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మధ్యాహ్నం భోజనం పథకం అమలుతో పాటు ఉదయం అల్పాహారం, పాలు అందించాలని నిర్ణయించింది. సచివాలయంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండోసారి జరగబోయే గోదావరి పుష్కరాలకు రూ. 1000 కోట్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ నిర్ణయించింది. ఈ క్రమంలో 2027లో జరిగే గోదావరి పుష్కరాలకు రూ. 1000 కోట్ల నిధుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ. 300 కోట్ల నిధుల విడుదలకు కేబినెట్ పచ్చజెండా ఊపింది.

**కేబినెట్ నిర్ణయాలు మరిన్ని..**

కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరు.

అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాలో 14 ఎకరాలు.. వెలిదిలో 4, రుక్మాపూర్‌లో 5, గన్నేరువరం మండలంలో 5 ఎకరాలు కేటాయింపు.

గంగాధరలో నూతన డిగ్రీ కళాశాలలో పలు పోస్టుల మంజూరు.. 20 రెగ్యులర్ టీచింగ్, 6 నాన్‌టీచింగ్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిన 3 పోస్టుల మంజూరుకు ఆమోదం.

ముగ్గురు మంత్రులు గైర్హాజరు..!



సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కేబినెట్ సమావేశానికి ముగ్గురు మంత్రులు హాజరు కాలేదు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, అజారుద్దీన్ మంత్రివర్గ సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హ

# ఏళ్ల వివాదానికి ఫుల్ స్టాప్.. మమతా బెనర్జీ డిజైన్ చేసిన వింత ఫుట్‌బాల్ విగ్రహం కూల్చివేత

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23, సెంట్రల్ బ్యూరో:** కోల్‌కతాలోని ప్రసిద్ధ సాల్ట్ లేక్ స్టేడియం వద్ద ఉన్న ఒక వివాదాస్పద ఫుట్‌బాల్ విగ్రహాన్ని బీజేపీ ప్రభుత్వం శనివారం కూల్చివేసింది. తల లేకుండా రెండు కాళ్లు, వాటి పైన ఒక ఫుట్‌బాల్ ఉండే ఈ వింతైన విగ్రహాన్ని మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్వయంగా డిజైన్ చేశారు. ఏళ్ల తరబడి స్టేడియం గుర్తింపుగా ఉన్న ఈ నిర్మాణం, చూసేందుకు అత్యంత వికారంగా ఉందంటూ మొదటి నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. క్రీడా శాఖ మంత్రి నిశీత్ ప్రామాణిక్ ఈ విగ్రహాన్ని తొలగిస్తామని హామీ ఇచ్చిన కొద్ది రోజులకే ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టడం గమనార్హం. శనివారం ఉదయం సాల్ట్ లేక్ స్టేడియం వీవీఐపీ గేటు వద్ద ఈ విగ్రహాన్ని తొలగించడాన్ని చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు. ఈ స్టేడియం ఇటీవలే ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ పర్యటనకు కూడా ఆతిథ్యం ఇచ్చింది.

**విగ్రహం వెనుక చరిత్ర, వివాదాలు:**

2017లో జరిగిన ఫిఫా అండర్-17 ప్రపంచకప్ సమయంలో మమతా బెనర్జీ ఆలోచనల మేరకు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి టీఎంసీ ప్రభుత్వానికి చెందిన అధికారిక చిహ్నం 'బిశ్వ బంగ్లా' లోగో కూడా దీనిపై ఉండేది. అయితే, ఈ నిర్మాణం ఆవిష్కరించినప్పటి నుంచే ఫుట్‌బాల్ అభిమానుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. చాలామంది ఈ వింతైన డిజైన్‌ను తీవ్రంగా తప్పుబట్టారు. అయినప్పటికీ, ఈస్ట్ బెంగాల్-మోహన్ బగాన్ జట్ల మధ్య ఎన్నో చారిత్రక మ్యాచ్‌లకు, అంతర్జాతీయ క్రీడాకారులకు ఆతిథ్యం ఇచ్చిన ఈ ఐకానిక్ స్టేడియానికి క్రమంగా ఇది ఒక ఆనవాలుగా మారిపోయింది.

**బీజేపీ నేతల స్పందన:**

ఈ విగ్రహం కూల్చివేతపై బీజేపీ నేత కేయా ఘోష్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'సాల్ట్ లేక్ స్టేడియం ముందున్న ఆ వికృత నిర్మాణాన్ని గుర్తుతెచ్చుకోండి. మాట ఇచ్చినట్లుగానే ఇప్పుడు అది తొలగించబడింది' అని ట్వీట్ చేశారు. అయితే, బెంగాల్ తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే సువేందు అధికారి ఈ నిర్మాణాన్ని తొలగిస్తామని ప్రకటించారు. ఈ వారం ప్రారంభంలో క్రీడా శాఖ మంత్రి నిశీత్ ప్రామాణిక్ కూడా ఇదే విషయాన్ని గుర్తు చేశారు. 'అదొక వికారమైన విగ్రహం... చూడటానికి ఏమాత్రం ఆహ్లాదకరంగా ఉండదు. ఎలాంటి అర్థం లేని, అంత వికృతమైన నిర్మాణాన్ని మేము ఉంచబోము, దానిని తొలగిస్తాము' అని ప్రామాణిక్ మే 17న మీడియాతో మాట్లాడారు. స్టేడియంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం పలు ప్రణాళికలు సిద్ధం చేసిందని కూడా ఆయన తెలిపారు.

**మెస్సీ వివాదం, టీఎంసీ పతనంతో లింక్:**

ఈ విగ్రహం ఏర్పాటుతోనే తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ



పతనం మొదలైందని మంత్రి ప్రామాణిక్ వ్యాఖ్యానించారు. 'ఈ విగ్రహాన్ని ప్రతిష్టించిన తర్వాతే గత ప్రభుత్వానికి చెడ్డ రోజులు మొదలయ్యాయని నేను భావిస్తున్నాను. ఆ తర్వాత మెస్సీ వివాదం రావడం, వారు అధికారం కోల్పోవడం జరిగాయి' అని ఆయన అన్నారు. కాగా, గత ఏడాది డిసెంబర్‌లో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ 'గోట్ ఇండియా టూర్' సందర్భంగా జరిగిన అస్తవ్యస్త ఏర్పాట్ల వల్ల సాల్ట్ లేక్ స్టేడియంలో విధ్వంసం, గందరగోళం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ గందరగోళానికి అప్పటి టీఎంసీ ప్రభుత్వమే కారణమని అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం.

# చైనా పర్యటనతో... అమెరికా కు షాక్ ఇచ్చిన పాకిస్తాన్ ప్రధాని



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 23 :** పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శనివారం చైనా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. నాలుగు రోజుల పాటు ఆయన అక్కడ పర్యటిస్తారు. చైనా అధ్యక్షుడు గిర్జు జిన్ పింగ్ తో సమావేశం కానున్నారు. ఈ రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా షెహబాజ్ షరీఫ్.. చైనాలో పర్యటిస్తోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. అలాగే.. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పర్యటన తలపెట్టడం చర్చనీయాంశమౌతోంది. ఈ పర్యటనలో ప్రధాని షరీఫ్ వెంట ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్, ప్రణాళికా మంత్రి అహ్సన్ ఇక్బాల్, సమాచార మంత్రి అతావుల్లా తరార్, ఐటీ మంత్రి షాజా ఫాతిమా, ప్రధానమంత్రి సలహాదారు తారిఖ్ ఫతేమి ఉన్నారు. ఈ నెల 26వ తేదీ వరకు వివిధ సమ్మిట్లకు హాజరవుతారు. రక్షణ, విదేశాంగ మంత్రిత్వ శాఖతో ముఖాముఖి భేటీ అవుతారు. గిర్జు జిన్ పింగ్ తో సమావేశం కానున్నారు. గ్వాదర్ ఫైనాన్షియల్ కారిడార్ సహా వివిధ అంశాలు ఈ సందర్భంగా చర్చకు రానున్నాయి.ప్రీమియర్ లీ కియాంగ్‌తో సహా పలువురు ఉన్నత స్థాయి నాయకులతో భేటీ అవుతారు. రాజకీయ, ఆర్థిక, వ్యూహాత్మక రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని రెండు పక్షాలు సమీక్షిస్తాయి. పాకిస్తాన్-చైనా ఆల్ వెదర్ స్ట్రాటజిక్ కోఆపరేటివ్ పార్టనర్‌షిప్ కోసం పని చేస్తోన్నాయని పీఎంఓ తెలిపింది. వాణిజ్యం, పెట్టుబడులు, పారిశ్రామిక సహకారం, వ్యవసాయ ఆధునీకరణ తదితర అంశాలపై ఇరు దేశాలు చర్చిస్తాయని వివరించింది. సమాచార సాంకేతికత, సైన్స్ అండ్ టెక్నాలజీ మార్పిడి వంటి అంశాలపై కూడా షెహబాజ్ షరీఫ్ ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. మొదట షరీఫ్.. హాంగ్‌ఝౌలో ల్యాండ్ అవుతారు. పాకిస్తాన్-చైనా బీ2బీ పెట్టుబడి సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. అనంతరం బీజింగ్‌కు బయలుదేరి వెళ్తారు. దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవం సందర్భంగా చైనీస్ పీపుల్స్ అసోసియేషన్ ఫర్ ఫ్రెండ్‌షిప్ విత్ ఫారిన్ కంట్రీస్ నిర్వహించే రిసెప్షన్‌లో ప్రధాని పాల్గొంటారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తలను తగ్గించడానికి ఉద్దేశించిన శాంతి చర్చలకు పాకిస్తాన్ ఆతిథ్యాన్ని ఇచ్చిన విషయం తెలిసిందే. ఇస్లామాబాద్ లో ఈ చర్చలు సాగాయి గానీ అవి పెద్దగా ఫలితాలనివ్వలేదు. రెండో దఫా చర్చలు ప్రతిపాదించినా అమెరికా ఇందులో పాల్గొనలేదు. ఇరాన్ సమర్పించిన ఫార్ములాను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తోసిపుచ్చడమే దీనికి ప్రధాన కారణం అనేది తెలిసిన విషయమే. ఈ అంశం కూడా షరీఫ్ చైనా పర్యటన సందర్భంగా ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.

# యాదగిరిగుట్టలో వేద పాఠశాల నిర్మాణ భూమిపూజ మహోత్సవం....

## సీఎం రేవంత్ రెడ్డితో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి దివ్య సమక్షంలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని భూమిపూజ చేశారు. వేద పాఠశాలతో పాటు టెంపుల్ సిటీ పరిధిలో రూ. 99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు ఈ సందర్భంగా శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యాదగిరిగుట్ట టెంపుల్ సిటీని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో ఉన్నతంగా తీర్చిదిద్దే సంకల్పంలో భాగంగా ఈ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. రూ. 43.80 కోట్ల అంచనా వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ వేద పాఠశాలలో సంప్రదాయ ఆశ్రమ గురుకుల పద్ధతిలో 300 మంది విద్యార్థులకు వసతితో కూడిన వేద విద్యను అందించనున్నారు. ఈ సముదాయంలో



హోమాలు, యాగాలు నిర్వహించడానికి ప్రత్యేక శాలలతో పాటు ఒక గోశాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. వేద పాఠశాలకు భూమిపూజతో పాటు రూ. 43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణం, కొండపై స్వామివారి నిత్య కల్యాణాల నిర్వహణ కోసం రూ. 9.87 కోట్లతో భారీ కల్యాణ మండపం, భక్తుల సౌకర్యార్థం వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి రూ. 1.41 కోట్లతో రక్షణ పైకప్పు (కానోపీ) నిర్మాణం, రథశాల వైపు వాయవ్య దిశలో ఉన్న మాడవీధులకు అనుసంధానంగా రూ. 1.35 కోట్ల అంచనా వ్యయంతో కొత్త మెట్ల నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.



**యాదగిరిగుట్ట ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

పవిత్ర పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీస్సులు తీసుకుని స్వామి వార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి కి ఆశీర్వచనం ,లడ్డు ప్రసాదం, అందించారు

# రాజపేటలో బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్....

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అలసత్వం, నిర్లక్ష్యం వహించడంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేసే క్రమంలో తమను ముందస్తు అరెస్టులు చేశారని రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. శనివారం ఉదయం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, రఘునాథపురం సర్పంచి పల్లె సంతోష్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి ఇతర నాయకులను హౌస్ అరెస్ట్ చేసిన సందర్భంగా తిరుమలేష్ మాట్లాడారు. రైతుల ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులు పోసి నెల రోజులు దాటినట్లు ఆయన చెప్పారు. టార్పన్ల అద్దె, అకాల వర్షాలతో పాటు ధాన్యపు రాశులకు కాపలా లాంటి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని రైతులు మొరపెట్టుకున్న పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సాగునీటి జలాలు ఇంతవరకు 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి రాలేదని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి




తీసుకు వెళ్లే ప్రయత్నం చేసే క్రమంలో అరెస్టు చేసినట్లు జలసాధన సమితి కన్వీనర్ ఎర్ర గోకుల జశ్వంత్ అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి దృష్టికి రైతుల సమస్యలను తీసుకెళ్లే ప్రయత్నం చేయగా అక్రమ హౌస్ అరెస్టులు చేయించడం న్యాయం కాదన్నారు. రైతులకు మరిన్ని కష్టాలు, నష్టాలు కలగకముందే వెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టాలని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని తిరుమలేష్ డిమాండ్ చేశారు.

### మహిళలు తమ ఆరోగ్యం కోసం

# ఈ మొక్కలను తమ జీవితంలో భాగం చేసుకోవాలి

మహిళల ఆరోగ్యం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. హార్మోన్ల మార్పులు, జీవనశైలి, రోజువారీ పనులు, భావోద్వేగ పరిస్థితులు వంటివి అన్నీ కలిసి శరీర సమతౌల్యాన్ని ప్రభావితం చేస్తాయి. ప్రస్తుతం చాలా మంది మహిళలు మూడ్ మార్పులు, అలసట, నిద్రలో అంతరాయం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు దీర్ఘకాలంలో హార్మోన్ల అసమతౌల్యం, జీర్ణక్రియ లోపాలు, శరీర శక్తి తగ్గుదలకు దారితీస్తాయి. ఈ నేపథ్యంలో ఆయుర్వేదం సహజమైన పరిష్కారాలను అందిస్తుంది. ఆయుర్వేద నిపుణులు సూచించిన ప్రకారం, మహిళలు రోజువారీ ఆహారంలో కొన్ని ప్రత్యేక ఔషధ మొక్కలను చేర్చుకుంటే ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. ఈ మూడు ముఖ్యమైన మొక్కలు హార్మోన్ల సమతౌల్యాన్ని మెరుగుపరచడంలో, ఒత్తిడిని తగ్గించడంలో, మొత్తం శరీర ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. మహిళలు రోజువారి ఆహారంలో చేర్చుకోవాల్సిన ముఖ్యమైన మొక్కల గురించి నిపుణులు వివరిస్తున్నారు.

**అశ్వగంధ, శతావరి..**

మహిళలు తీసుకోవాల్సిన మొక్కల్లో మొదటిది అశ్వగంధ మొక్క. ఇది శక్తివంతమైన అడాప్టోజెన్‌గా పనిచేస్తుంది. ఇది ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అధిక కార్టిసోల్ స్థాయిలను నియంత్రించడంతోపాటు నర్వస్ సిస్టమ్‌ను సమతుల్యం చేస్తుంది. థైరాయిడ్, అడ్రినల్ గ్రంథుల పనితీరును మెరుగుపరచడంలో కూడా అశ్వగంధ సహాయపడుతుంది. శక్తి, ఉత్సాహం పెరగడమే కాకుండా భావోద్వేగ స్థిరత్వాన్ని కూడా ఇది పెంపొందిస్తుంది. ఇక రెండవది శతావరి. దీనిని హెర్బ్స్ క్వీన్ అని పిలుస్తారు. మహిళల ఆరోగ్యానికి ఇది ప్రత్యేకంగా ఉపయోగకరంగా ఉంటుంది. పీసీవోఎస్, వంధ్యత్వ సమస్యలు, గైనకాలజీ సమస్యలు, మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు ఇది ఉపశమనాన్ని అందిస్తుంది. హార్మోన్ల సమతౌల్యాన్ని కాపాడటంలో, ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గించడంలో, ఓవరీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో శతావరి ముఖ్య పాత్ర పోషిస్తుంది. అలాగే పీరియడ్స్ సమస్యలు, పీఎంఎస్ లక్షణాలను తగ్గించడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది.



**తులసి..**

ఇక మూడవది తులసి. ప్రతి భారతీయ ఇంట్లో దొరికే ఈ ఔషధ మొక్క అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. తులసి ఒత్తిడి, ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది సెరటోనిన్ ఉత్పత్తిని పెంచి మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. అలాగే జీర్ణక్రియను మెరుగుపరచడం, మెటబాలిజం పెంచడం, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడడం వంటి ప్రయోజనాలు కూడా కలిగి ఉంటుంది. ఈ మూడు మొక్కలను రోజువారీ జీవితంలో చేర్చుకోవడం ద్వారా మహిళలు శరీర, మానసిక ఆరోగ్యాన్ని సమతుల్యం చేసుకోవచ్చు. హార్మోన్ల సమతౌల్యం, మెరుగైన నిద్ర, మంచి జీర్ణక్రియ, శారీక శక్తి పెరగడం వంటివన్నీ కూడా ఈ ఔషధాలను తీసుకోవడం ద్వారా సాధ్యమవుతాయి. సహజమైన ఈ మార్గాలు మహిళల ఆరోగ్యాన్ని నెమ్మదిగా, కానీ స్థిరంగా మెరుగుపరచడంలో సహాయపడతాయని ఆయుర్వేద నిపుణులు తెలియజేస్తున్నారు.

### పచ్చి మామిడి వర్సెస్ మామిడి పండు..

# ఏయే పదార్థాల తయారీకి వేటిని వాడాలి..

మామిడి సీజన్ ప్రారంభమైతే మార్కెట్లు పచ్చి మామిడిపండ్ల నుంచి పండిన తీయని మామిడిపండ్లతో నిండిపోతాయి. ప్రతి ఒక్కరు వారికి నచ్చినవి కొనుగోలు చేసి వాటి రుచిని ఆస్వాదిస్తూ ఉంటారు. ఈ రెండింటికీ ప్రత్యేకమైన రుచి ఉండడంతోపాటు వంటల్లో వీటి ఉపయోగం కూడా వేరుగా ఉంటుంది. పచ్చి మామిడి తియ్యని, పులుపు రుచిని అందిస్తే, పండిన మామిడి సహజమైన తీపి, మృదుత్వాన్ని అందిస్తుంది. అందువల్ల వీటిని ఒకే పండుగా కాకుండా, వేర్వేరు పదార్థాలుగా చూడటం ఉత్తమం. పచ్చి మామిడి ప్రధానంగా పులుపు, కరకరలాడే టెక్చుర్‌తో ఉంటుంది. అందుకే వంటల్లో తాజాదనాన్ని తీసుకురావడానికి ఇది ఉపయోగపడుతుంది. వేసవిలో పచ్చి మామిడి ఉల్లాసాన్ని పెంచే రుచిని అందిస్తుంది. పచ్చి మామిడితో చేసే వంటల్లో ఆవకాయలు, పచ్చళ్ళు ముఖ్యమైనవి. కాయ గట్టిగా ఉండటం వల్ల మసాలాలు, నూనె కలిసిపోతాయి. పచ్చి మామిడి చట్నీలు కూడా భోజనానికి రుచిని పెంచుతాయి.

ఆమ్ పన్నా ఆరోగ్యకరం..

సలాడ్లు, కచుంబర్‌లలో తురిమిన పచ్చి మామిడి కలిపితే రుచిలో ప్రత్యేకమైన మార్పు వస్తుంది. క్యారెట్, కీరదోసకాయ, పల్లీలు వంటి పదార్థాలతో కలిపితే కరకరలాడే, రుచికరమైన మిశ్రమంగా మారుతుంది. దాల్, కర్రీలలో కూడా పచ్చి మామిడి ఉపయోగిస్తారు. ఇది వంటకానికి తేలికపాటి పులుపును అందించి, రుచిని సమతుల్యం చేస్తుంది. కొబ్బరి ఆధారిత కర్రీల్లో ఇది తేలికపాటి తీపి-పులుపు సమతుల్యతను కలిగిస్తుంది. అలాగే వేసవిలో పచ్చి మామిడితో చేసే పానీయాల్లో ఆమ్ పన్నా ముఖ్యమైనది. ఇది శరీరానికి చల్లదనం ఇవ్వడంతోపాటు తక్షణ శక్తిని అందిస్తుంది. బెల్లం, మసాలాలు కలిపి తయారు చేసే ఈ పానీయం వేసవిలో ప్రత్యేకమైన ఉపశమనాన్ని ఇస్తుంది.

అల్పాహారంగా పనిచేసే మామిడి పండ్లు..

ఇక పండిన మామిడి తీపి, సువాసన, మృదుత్వంతో



వంటల్లో ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీన్ని డెజర్ట్స్‌లోనూ, పానీయాల్లోనూ విస్తృతంగా ఉపయోగిస్తారు. శ్రీఖండ్, కలాకండ్ వంటి మిఠాయిల్లో పండిన మామిడి అద్భుతంగా సరిపోతుంది. మామిడిని క్రీమ్‌తో కలిపినా, కేకులు, మఫిన్స్‌ల్లో వాడినా ప్రత్యేకమైన రుచి ఇస్తుంది. స్మూతీలు, లస్సీలు, బౌల్స్‌లో పండిన మామిడి గట్టిగా, క్రీమీ టెక్చుర్‌ను ఇస్తుంది. పెరుగు, పాలు లేదా కొబ్బరితో కలిపి తీసుకుంటే పోషకాహారంగా ఉంటుంది. ఇవి వేసవిలో త్వరగా తయారయ్యే అల్పాహారంగా కూడా ఉపయోగపడతాయి. పండిన మామిడితో సాల్సాలు, టాపింగ్స్ కూడా తయారు చేయవచ్చు. ఉల్లిపాయలు, కొత్తిమీర, నిమ్మరసం, మిరపకాయలతో కలిపితే తీపి-కారం సమతుల్యతతో వంటకానికి కొత్త రుచిని అందిస్తుంది. కొన్ని ప్రాంతీయ కర్రీల్లో కూడా పండిన మామిడి వాడతారు. బెంగాలీ, గోవా వంటల్లో ఇది మసాలాలతో కలిసిపోతూ తేలికపాటి తీపి రుచిని ఇస్తుంది. పచ్చి మామిడి ఉత్సాహం, పులుపు, కరకరలాడే గుణాన్ని ఇస్తే, పండిన మామిడి తీపి, మృదుత్వం, సంతృప్తిని అందిస్తుంది. వంటకానికి అవసరాన్ని బట్టి వీటిని ఎంచుకుంటే ప్రతి వంటకాన్ని ప్రత్యేకంగా మార్చుకోవచ్చు. వేసవి కాలంలో ఈ రెండు రకాల మామిళ్లతో ఎన్నో రుచికరమైన వంటకాలు సిద్ధం చేసుకోవచ్చు.




# 6వ, రోజుకు చేరిన వివోఏ ల నిరసన దీక్ష...

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం ముందు 6వ, రోజు శనివారం వివోఏల నిరసన దీక్ష కొనసాగింది. ప్రత్యేకంగా టెంట్ వేసుకొని కార్యాలయం ముందు బైఠాయించి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు వివోఎల గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత, పని భారం తగ్గింపు అనే ముఖ్య అంశాలపై నిరసన కార్యక్రమం జరిగింది. వివోఏ లకు కనీసం వేతనం 20, 000 ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, అర్హులైన వారిని సీసీగా పదోన్నతులు కల్పించాలని, 20 లక్షల రూపాయల ఆరోగ్య భీమా సదుపాయం కల్పించాలని, ట్యాబ్ సౌకర్యం కల్పించి 58 జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వల్లూరి దీవెన మాట్లాడుతూ తమ న్యాయమైన కోరికలను వెంటనే ఆమోదించాలని కోరారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

### ఉపాధి కూలీలకు

# నిమ్మరసం పంపిణీ....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలో శనివారం ఉపాధి కూలీలకు 8వ వార్డు సభ్యులు గుర్రం శ్రవణ్ కుమార్ నిమ్మరసం పంపిణీ చేశారు. ఉపాధి కూలీ పని జరుగుతున్న స్థలానికి వెళ్లి కూలీలతో మాట్లాడి నిమ్మరసం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వరుసగా రెండు రోజులపాటు ఉపాధి కూలీలకు పెరుగన్నం మజ్జిగ ప్యాకెట్లు నిమ్మరసం అందజేయడం పట్ల పలువురు గుర్రం శ్రవణ్ ను అభినందించారు

# ధాన్యం కొనుగోలు వేగం చేయాలంటూ నిరసన...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే23, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం సింగారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ పిలుపుమేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు వేగం పెంచాలని డిమాండ్ చేశారు. నెల రోజుల నుండి కేంద్రాలలో ధాన్యం రాశులు కాంటా వేయకుండా ఉన్నాయని దీంతో రైతుల ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రైతులకు మద్దతు తెలుపుతూ నినాదాలు చేశారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.